# ఘనంగా ముగిసిన 'జగన్ డాన్స్ స్టూడియో' వేసవి శిక్షణ శిబిరం

**చదువుతో పాటు లలిత కళల్లోనూ రాణించాలి**

**దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి**

**చిన్నారులను కళల వైపు ప్రోత్సహిస్తున్న జగన్ డాన్స్ మాస్టర్**

దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, అదనపు రంగాలలోనూ శిక్షణ పొందడం వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలోని 'జగన్ డాన్స్ స్టూడియో' ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి డాన్స్ శిక్షణ శిబిరం (సమ్మర్ క్యాంప్) శనివారం ఘనంగా ముగిసింది. స్టూడియో ఆవరణలో జరిగిన ఈ ముగింపు వేడుకకు సీఐ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఇలాంటి డ్యాన్స్ శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కొనియాడారు. చిన్నారులను లలిత కళల వైపు దృష్టి సారించేలా చేస్తున్న డ్యాన్స్ మాస్టర్ జగన్‌ను ఆయన అభినందించారు. నేటి కాలంలో చదువుతో




పాటు పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిని లలిత కళల వైపు ప్రోత్సహించడానికి తల్లిదండ్రులు చూపిస్తున్న ఆసక్తి మరియు అందిస్తున్న సహకారం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి తో పాటు తిమ్మాపురం పిఎస్ఈఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్ , ఎస్సై రాజు ,కొండ్ర సుజిత్ యాదవ్ , కోఆప్షన్ సభ్యులు గార్లపాటి దామోదర్, బొడ్డుపల్లి భీష్మాచారి తదితరులు పాల్గొని విద్యార్థులను, నిర్వాహకులను అభినందించారు.

# ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలన్న ఆర్డీవో

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో పద్మప్రియ తెలిపారు. ఉదయం10.00 గంటల నుండి మధ్యాహ్నం వరకు డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమము నిర్వహించినట్లు తెలిపారు . ఇట్టి కార్యక్రమము నందు డివిజన్ స్థాయి అధికారులు హాజరవుతారని కావున ప్రజలు తమ సమస్యలను దేవరకొండ డివిజన్ స్థాయి ప్రజావాణి యందు దరఖాస్తులు అందించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్డీవో తెలిపారు .



# మనిషి ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి:

**.కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.**

**చదువుతో పాటు విద్యార్థులు క్రీడలలో రాణించాలి సర్పంచ్ దున్నా శ్రీనివాస్.**

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:

చిన్నతనం నుండే విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ ఏర్పరచుకొని క్రీడల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు అన్నారు..ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 45 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి కాల ఉచిత కబడ్డీ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా, మంచి ఆరోగ్యం తో పాటు ఉద్యోగ పరంగా మనిషి ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మొబైల్ గేమ్,టీవీలకు సినిమాలకు బైక్ లపై ఎంజాయ్ చేయకుండా విద్యార్థులు వేసవికాలంలో క్రీడల్లో శిక్షణ పొందడం సంతోషకరమని శిక్షణ పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ పాఠశాల గ్రౌండ్ లో గతంలో ఎంతోమంది కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, చెస్, క్యారం, కోకో, లాంగ్ జంప్, ఐ జంప్, జావలింగ్ త్రో అనేక రకాల క్రీడలలో రాణించి గుర్తింపు పొంది ఎంతోమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలతో పాటు ఇతర రంగాలలో రాణిస్తున్నరని అన్నారు.గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి క్రీడలతో పాటు



ఉద్యోగాలలో రాణించటానికి ఎంతగానో కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరావును చైర్ పర్సన్ మరియు గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాసులు అభినందించారు. క్రీడల్లో శిక్షణ పొందే క్రీడాకారులకు మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు దున్న శ్రీకాంత్ ఉపాధ్యాయులు మీరాజుద్దీన్,రియాజ్ ఇంతియాజ్, పల్లపు నాగేశ్వరరావు, గోపాల్,కరుణాకర్, విజయ్, దినేష్, రియాజ్, హరీష్, మహేష్, గోపి, అంజి, సమద్,శ్రీకాంత్ విశాల్, సతీష్, హరీష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

: బీఎస్పీ నాంపల్లి నీలగిరి వార్త జూన్ 07:

గ్యాస్ సిలిండర్ ధరను 29 రూపాయలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అంతర్జాతీయ మార్కెట్ సాకుతో, కేంద్ర ప్రభుత్వం మరియు చమురు సంస్థలు సామాన్యుడిపై భారం వేయడం దుర్మార్గం.నేడు ధరలు పెరగడం వల్ల సామాన్య ప్రజల గృహ బడ్జెట్ మరింత భారంగా మారుతోంది. పెరిగిన ధరల వల్ల ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు, మరోపక్క గ్యాస్ ధరల పెంపుతో ప్రజల జీవనం దుర్భరంగా మారింది. ఈ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రజా వ్యతిరేకమైన ఈ నిర్ణయంపై మునుగోడు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జి పూదరి ధనంజన్ నిరసనను వ్యక్తం చేశారు.



# రవీంద్రాభారతిలో మేఘాల ఫోటో ప్రదర్శన

**అబ్బురపరిచిన మేఘాల ఫోటోలు**

దేవరకొండ నీలగిరి వార్త

మేఘాలలో దాగి ఉన్న సందేశాలను చిత్రీకరించడంతో కొత్త ఫోటోగ్రఫీకి అధ్యుడు యూనుస్ ఫర్హాన్ అని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. ఈనెల 5 నుండి 8 వరకు మేఘాలపై తీసిన ఫోటో ఎగ్జిబిషన్ చివరి రోజు కావడంతో ఆయన ఎగ్జిబిషన్ ని రవీంద్ర భారతిలో ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ చారిత్రక కారుడు మేఘాల పై సందేశాత్మక ఫోటోలను చిత్రీకరిస్తూ అబ్బురపరుస్తున్నారని తెలిపారు. మేఘాలపై ప్రకృతి మానవ మనుగడను చూపిస్తూ అనితరసాధ్యమైనటువంటి ఫోటోలను చిత్రీకరించడం నేటి రోజుల్లో అరుదుగా కనిపిస్తుందని తెలిపారు. ప్రతి మేఘం లో సహజ సిద్ధంగా ఏర్పడిన మేఘాన్ని అందులో దాగున్న చిత్రాన్ని వేలాది ఫోటోలుగా చిత్రీకరించి తనకున్న మక్కువను చాటాడని తెలిపారు. సహజంగా భూమిపై ఫోటోలు తీయడం ఒక ఎత్తైతే ఆకాశంలో మబ్బులలో ఏర్పడిన ఆకారాలను గత కొంతకాలంగా చిత్రీకరిస్తూ ఇలాంటి ప్రదర్శనను ఏర్పాటు చేయడం చేయడం పట్ల యూనుస్ ఫర్హాన్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. క్లౌడ్ ఫోటోలను పుస్తక రూపకంగా ముద్రించి గ్రంథాలయంలో ఏర్పాటు చేస్తాం రాష్ట్ర గ్రంథాలయాలలో క్లౌడ్ ఫోటోలను పుస్తకాల రూపకంగా ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలలో ఏర్పాటు చేస్తామని గ్రంథాలయ చైర్మన్ రియాజ్ తెలిపారు. ఇలాంటి ఫోటోలను భవిష్యత్తు తరాలకు తెలియజేయవలసిన




అవసరం ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో భాషా సంస్కృతిక శాఖ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ విజయ్ ,యూసుఫ్ బాబు, నాగరాజు, ముసిని అంజన్, తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో వైభవంగా తిరుచ్చి సేవ

**-సాంప్రదాయ రీతిలో చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు**

**-అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చిన స్వామివారు**

దేవరకద్ర, జూన్ 7 నీలగిరి వార్త:



మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ పవిత్ర పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామివారిని దేవస్థానం పురవీధుల గుండా ఊరేగించారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వైద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరినా మశ్చరణల మధ్య స్వామి వారి సేవ ముందుకు కదిలింది. ఈ సందర్భంగా దేవాలయంలోని రథ ఆధ్వర్యంలో అళహరి రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని తిరిగి మళ్ళీ తిరుచ్చి వాహనంపై గర్భగుడిలోకి ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చి వాహనంపై అలంకరణలో ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ దృశ్యాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం పురహితులు, సిబ్బంది, వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెదమారూరులో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**36 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు**

నీలగిరి వార్త

పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలు, చిన్ననాటి స్నేహాలు, గురువుల బోధనలు మరోసారి సజీవంగా మారాయి. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దమారూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి 36 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు.వివిధ ప్రాంతాల్లో, విభిన్న రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ కుటుంబాలతో హాజరై పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్ననాటి అనుభవాలు, అప్పటి సంఘటనలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన రిటైర్డ్ ఉపాధ్యాయులు మోహన్, అప్పగారి నరసింహారెడ్డి, పీటీ వెంకటరాంరెడ్డి, లంబ నరసింహారెడ్డి, అటెండర్ మోహన్‌లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత విలువైన కాలమని, అప్పుడే ఏర్పడిన స్నేహాలు జీవితాంతం నిలిచిపోతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచుకోవడం, ఆత్మీయ సంభాషణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూర్వ విద్యార్థుల సందడితో పెద్దమారూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో ఎం.డి. రుక్మద్దీన్, బి. మోహన్ గౌడ్, టి. రాము, పి. సందీప్, ఎ. మధు, వి. శంకర్, ఎం. రాజు, ఎం. నాగిరెడ్డి, ఎ. అంజి, వి. వెంకటయ్య, కె. రమణ, ఎం.డి. మాసూం, ఎం.డి. చాంద్, డి. ఆనంద్, నరేందర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహ, మంజుల, సాయిగీత, కృష్ణవేణి, రమాదేవి, శ్రీదేవి, బాలేశ్వరమ్మ, రాధ, శారద, రాణి, సుకన్య, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.





# `బాబు కళ్లలో ఆనందం చూసేందుకు.. తెలంగాణకు ద్రోహం చేస్తున్నాడు.. సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం

**జూన్ 07 నీలగిరి వార్త**

ఏపీ సీఎం చంద్రబాబు కళ్లలో ఆనందం కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తెలిపారు. నీ గురువు కోసం తెలంగాణకు ద్రోహం చేస్తున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తన గురువుకు తొత్తుగా మారి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. మమ్మల్ని తిడితే పడతాం కానీ.. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోమని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తిడితే మేం పడతాం.. కానీ ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోమని తెలిపారు. గతంలో కృష్ణా, ఇప్పుడు గోదావరి నది నీటి విషయంలో తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరికి పూర్తిగా నీటిని మళ్లించి తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఏపీ కుట్రలను ప్రశ్నించకుండా కాంగ్రెస్ నాయకులు సైలెంట్‌గా ఉంటున్నారని అన్నారు.బనకచర్ల విషయంలో ప్రశ్నించింది బీఆర్ఎస్‌నే అని స్పష్టం చేశారు. మిగులు జలాలు లేనప్పుడు ప్రాజెక్టులు ఎలా కడతారని ప్రశ్నించామని తెలిపారు. ఇప్పుడు గోదావరి-నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు అని అంటున్నారని పేర్కొన్నారు. పోలవరం నుంచి గోదావరి నీళ్లను ఏపీకి మళ్లించాలని చూస్తున్నారని అన్నారు. పోలవరం నుంచి మళ్లిస్తే తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. మా నీళ్లు మాకు ఇవ్వడానికి కొత్త డ్రామాలా అని మండిపడ్డారు.రాష్ట్ర నీటిహక్కులపై రేవంత్ ప్రభుత్వానికి సోయి లేదని హరీశ్‌రావు విమర్శించారు. చేతగాని ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఒక్క ప్రాజెక్టుకైనా క్లియరెన్స్ తెచ్చారా అని ప్రశ్నించారు. 139 టీఎంసీలకు అనుమతులు వస్తాయా అని నిలదీశారు. పోలవరం-కావేరి లింక్ అయ్యాక.. గోదావరి మీద తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు



ఇస్తారా అని ప్రశ్నించారు. ఫస్ట్ 968 టీఎంసీలకు అనుమతులు ఇచ్చాకే ఇంటర్ లింక్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ లింక్ చేసిన నీళ్లలో సగం తెలంగాణకు ఇవ్వాలన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. 139 టీఎంసీలకు గోదావరిలో సీడబ్ల్యూసీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గోదావరిలో 213 టీఎంసీలు నీళ్లు మనకు బొక్కపడతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు అనుమతి జరిగితే గోదావరిలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోరు..కానీ ఏపీ ప్రయోజనాలు పట్టించుకుంటారా అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

# ఈసారి మూడు నగరాల్లో ఏపీఎల్ 2026.. జూన్ 9 నుంచి క్రికెట్ పండగ

- జూన్ 9 నుంచి 30 వరకు ఆంధ్రా ప్రీమియర్ లీగ్ 2026
- ఈసారి విశాఖ, కడప, మంగళగిరిలో మ్యాచ్‌ల నిర్వహణ
- కడప, మంగళగిరి స్టేడియాలలో కొత్తగా ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు
- యువ ప్రతిభను వెలికితీయడమే ఏపీఎల్ లక్ష్యమన్న కేశినేని చిన్ని
- పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉచిత పాసులతో స్టేడియంలోకి ప్రవేశం

**నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) నాలుగో సీజన్ అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈసారి కేవలం ఒక్క నగరానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలోని మూడు ప్రధాన ప్రాంతాల్లో ఈ క్రికెట్ పండగను నిర్వహించనున్నట్లు ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్) ప్రకటించారు. జూన్ 9 నుంచి 30 వరకు జరగనున్న ఈ టోర్నమెంట్‌తో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.గత సీజన్ల మాదిరిగా కాకుండా, ఈసారి ఏపీఎల్ మ్యాచ్‌లను విశాఖపట్నం, కడప, మంగళగిరి వేదికలుగా నిర్వహించనున్నారు. జూన్ 9న విశాఖపట్నంలో టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, ఇక్కడ జూన్ 13 వరకు తొలి దశ మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం జూన్ 17 నుంచి 21 వరకు రాయలసీమ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తూ కడపలో రెండో దశ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఇక చివరిగా, జూన్ 24 నుంచి 30 వరకు అమరావతి రాజధాని ప్రాంతంలోని మంగళగిరిలో ఫైనల్స్‌తో సహా చివరి దశ మ్యాచ్‌లు జరుగుతాయని కేశినేని చిన్ని వివరించారు.

**మూడు ప్రాంతాల్లో ఫ్లడ్‌లైట్ సౌకర్యం**

గతంలో విశాఖపట్నంలో మాత్రమే ఫ్లడ్‌లైట్ సౌకర్యం ఉండగా, ఈసారి కడప, మంగళగిరి స్టేడియాలలో కూడా ఏసీఏ ఆధ్వర్యంలో కొత్తగా ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేసినట్లు చిన్ని తెలిపారు. "మంగళగిరి స్టేడియంలో రెనోవేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయి, వారం రోజుల్లో పూర్తవుతాయి. మంగళగిరిలో రోడ్ల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ప్రభుత్వాన్ని కోరాం," అని ఆయన వెల్లడించారు. జూన్ 30న మంగళగిరిలో జరిగే గ్రాండ్ ఫైనల్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, యువజన సర్వీసుల శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించాలని భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడంలో లోకేష్ చూపే ఆసక్తి దృష్ట్యా ఆయన రాక టోర్నీకి మరింత శోభనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**యువ ప్రతిభకు వేదిక ఏపీఎల్**

ఏపీఎల్ ముఖ్య ఉద్దేశం కేవలం వినోదం పంచడమే కాదని, గ్రామీణ ప్రాంతాల్లోని యువ ప్రతిభను వెలికితీయడమేనని కేశినేని చిన్ని స్పష్టం చేశారు. "గత ఏపీఎల్ సీజన్ల ద్వారా ఎందరో యువ క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు. ఏపీఎల్-2లో రాణించిన నితీష్ కుమార్ రెడ్డి ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఎంపికయ్యారు.




అలాగే, ఇటీవల ప్రకటించిన ఇండియా-ఏ జట్టులో గుంటూరుకు చెందిన షేక్ రషీద్, ఇండియా ఎమర్జింగ్ టీమ్‌లో టి.విజయ్, కేఎస్ఎన్ రాజు వంటి వాళ్లకు చోటు దక్కింది. వీరంతా భవిష్యత్తులో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించగల సత్తా ఉన్నవాళ్లే" అని చిన్ని ధీమా వ్యక్తం చేశారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం, ఈ లీగ్‌లో కేవలం ఆంధ్రాకు చెందిన క్రీడాకారులు మాత్రమే ఆడతారని, తద్వారా స్థానిక యువతకు అద్భుతమైన అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.


**అభిమానుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ప్రచారం**

గతంలో సెమీ ఫైనల్‌కు 14,000, ఫైనల్‌కు 18,000 మంది ప్రేక్షకులు హాజరయ్యారని, ఈసారి అంతకుమించి అభిమానులను ఆకర్షించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చిన్ని తెలిపారు. మ్యాచ్‌ల షెడ్యూల్, సమయం వంటి వివరాలపై గందరగోళం లేకుండా ఉండేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు."ప్రతి కాలేజీ, పాఠశాల నోటీస్ బోర్డులపై షెడ్యూల్ వివరాలు ఉంచుతాం. విశాఖ, కడప, గుంటూరు, విజయవాడ నగరాల్లో ఫ్లాష్ మాబ్‌లు, హోర్డింగులు ఏర్పాటు చేస్తున్నాం," అని ఆయన వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉచిత పాసులు అందించి, వారిని మ్యాచ్‌లు వీక్షించేందుకు ప్రోత్సహిస్తామన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటాయని, ప్రతి జట్టు 8 మ్యాచ్‌లు ఆడుతుందని తెలిపారు. మ్యాచ్‌లన్నీ జియో స్టార్ (జీఱశీ ూ్ఱతీ) ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతాయని వెల్లడించారు. స్పాన్సర్లు, ఇతర పూర్తి వివరాలను ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ త్వరలో వైజాగ్‌లో జరిగే ప్రెస్ మీట్‌లో వెల్లడిస్తుందని చెప్పారు. తెలంగాణలో జరుగుతున్న లీగ్‌తో పోల్చగా, వారి వద్ద జట్టు విలువలు అధికంగా ఉన్నప్పటికీ, క్రీడా స్ఫూర్తిని నింపడంలో, కొత్త ప్రతిభను ప్రోత్సహించడంలో ఏపీఎల్ ఏమాత్రం తీసిపోదని, ఇది నాలుగో సంవత్సరం కావడంతో తమకు మరింత అనుభవం ఉందని చిన్ని అన్నారు. ఈ క్రికెట్ యజ్ఞాన్ని విజయవంతం చేయడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించాలని, ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ మ్యాచ్‌లపైనా, క్రీడాకారుల ప్రతిభపైనా ప్రత్యేక కథనాలు ప్రసారం చేసి యువతను ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పశ్చిమ గోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

- రేపు పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో సీఎం చంద్రబాబు పర్యటన
- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ
- గడిచిన 6 నెలల్లో 26.46 లక్షల పాస్‌పుస్తకాలు అందజేసిన ప్రభుత్వం
- భూ రికార్డుల భద్రతకు దేశంలోనే తొలిసారిగా బ్లాక్‌చైన్ టెక్నాలజీ వినియోగం
- రైతులతో భేటీ అనంతరం పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించనున్న సీఎం

**నీలగిరి వార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (జూన్ 8) పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఆచంట నియోజకవర్గంలోని సిద్ధాంతం గ్రామంలో జరిగే ఈ సభలో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను ముఖ్యమంత్రి స్వయంగా అందజేస్తారు. అనంతరం రైతులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకుంటారు.గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన పాస్‌పుస్తకాల్లోని తప్పులను సరిదిద్ది, పారదర్శకమైన రీతిలో కొత్త పాస్‌పుస్తకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రైతుల సమక్షంలోనే భూములను రీ-సర్వే చేసి, వారి ఆమోదం తర్వాతే తుది రికార్డులను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతీ నెలా ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా రైతులతో సమావేశమై, వారి సమక్షంలోనే అధికారులతో భూ వివరాలను చదివించి పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు.

**6 నెలల్లో 26.46 లక్షల పాస్‌పుస్తకాల పంపిణీ**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, జనవరి నుంచి రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి కాగా, అందులో 6,459 గ్రామాలకు చెందిన 26.46 లక్షల మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను ప్రభుత్వం అందించింది. రానున్న 9 నెలల్లో మరో 10,357 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి, 67.32 లక్షల పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్లాక్‌చైన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తోంది. దీని ద్వారా ప్రతీ భూ యూనిట్‌కు ఒక శాశ్వత బ్లాక్‌చైన్ ఐడీ కేటాయిస్తున్నారు. తద్వారా రికార్డులను తారుమారు చేయడం అసాధ్యం. సర్వే నుంచి తుది రికార్డు వరకు ప్రతి దశలోనూ రైతు ఈ-కేవైసీని తప్పనిసరి చేశారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

సోమవారం ఉదయం 10:25 గంటలకు అమరావతి నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 11 గంటలకు సిద్ధాంతం గ్రామానికి చేరుకుంటారు. 11:15 గంటలకు 'మీ భూమి-మీ హక్కు' ప్రజా వేదిక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 గంటలకు రైతులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం 3:15 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు ముగించుకుని సాయంత్రం 5:35 గంటలకు తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక.. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!

- ప్రభుత్వ ఉద్యోగుల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్
- మధ్యంతర భృతి, కొత్త పీఆర్సీ అమలుపై ప్రభుత్వం స్పందించాలని సూచన
- డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమానికి సిద్ధమని ఏపీ జేఏసీ హెచ్చరిక
- ఉద్యమ కార్యాచరణ కోసం 13 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- రేపు ఏపీఎస్ఆర్టీసీ భవిష్యత్తుపై జరగనున్న మరో కీలక సమావేశం

**నీలగిరి వార్త**

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణకు దిగుతామని ఏపీజేఏసీ అమరావతి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. విజయవాడలో ఆదివారం ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 28 జిల్లాల ప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన కరవు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, కొత్త వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ను అమలు చేయాలని నాయకులు ప్రధానంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాలపై త్వరగా స్పందించకపోతే ఉద్యమించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం 13 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ సోమవారం (జూన్ 8) నుంచి తన కార్యాచరణను ప్రారంభిస్తుందని వెల్లడించారు.తమ పోరాటానికి ఇతర ఉద్యోగ సంఘాల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాగా, ఏపీఎస్ఆర్టీసీ భవిష్యత్తు కార్యాచరణపై సోమవారం మరో ప్రత్యేక సమావేశం జరగనున్నట్లు నాయకులు తెలిపారు.



# సింగపూర్ ఎన్నారై ప్రతినిధులతో కేటీఆర్ ప్రత్యేక సమావేశం

**జూన్ 07 నీలగిరి వార్త**

కౌలాలంపూర్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం మలేషియా వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సింగపూర్ ఎన్నారై ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎన్నారై గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సమావేశంలో సింగపూర్‌లో జరుగుతున్న అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, ప్రజా రవాణా, పారిశుద్ధ్యం, టెక్నాలజీ వినియోగం వంటి అనేక అంశాలపై కేటీఆర్ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. అలాగే గతంలో కేసీఆర్ సింగపూర్, మలేషియా పర్యటనల సందర్భంగా అక్కడి అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేసిన విషయాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు.

**సింగపూర్‌లో కూడా తెలంగాణ సభ నిర్వహించాలని..**

సింగపూర్, మలేషియా దేశాల్లో అమలవుతున్న అభివృద్ధి విధానాలలో తెలంగాణలో అనుసరించదగిన అంశాలపై కూడా చర్చ జరిగింది. తెలంగాణను ప్రపంచ స్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాల అభివృద్ధి నమూనాలను తీసుకురావాల్సిన అవసరాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా సింగపూర్ ఎన్నారై ప్రతినిధులు సింగపూర్‌లో కూడా తెలంగాణ సభ నిర్వహించాలని కేటీఆర్ కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సమావేశంలో వివిధ తెలంగాణ, తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా తెలుగు సమాజం సభ్యులు, తెలంగాణ కల్చరల్ సొసైటీ సభ్యులు, బీఆర్ఎస్ ఎన్నారై సభ్యులు, సింగపూర్ వాసవి సభ్యులు పాల్గొన్నారు. వీరంతా ప్రత్యేకంగా బస్సుల్లో మలేషియాకు చేరుకుని ఈ సమావేశంలో పాల్గొనడం విశేషం.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ , మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్, బీఆర్ఎస్ సింగపూర్ సభ్యులు రంజిత్ రావు, పెద్ది శేఖర్, రజినీకాంత్, కిరణ్ షెర్ల, టీసీఎస్ఎస్ సభ్యులు నల్లా భాస్కర్, రాజు, వీఏఎం సభ్యులు కైల నాగరాజు, రమణ, ఎస్టీఎస్ సభ్యులు కోటి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైరి రవి తదితరులు పాల్గొన్నారు.తెలుగు వార్తలు



# 1,600 కోట్ల అవినీతి.. విజయ్ కీలక నిర్ణయం!

**తెలంగాణ జూన్ 07 గాండీవం**

టి ఎన్ లో మద్యం దుకాణాల నుంచి పార్టీ ఫండ్ పేరిట అక్రమంగా డబ్బులు కలెక్ట్ చేయడంపై జవీ విజయ్ విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.గత ఐదేళ్లలో ఐవీఖ ?1,600 కోట్లు వసూలు చేసినట్లు గుర్తించారని సమాచారం. దీన్ని వెంటనే ఆపాలని, ప్రతి రూపాయి రాష్ట్ర ఖజానాకు చేరాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ప్రభుత్వ పరిధిలో నడిచే 4,048 వైన్ షాపుల ద్వారా గత ప్రభుత్వం అవినీతికి పాల్పడినట్లు వార్తలొస్తున్నాయి.



# టీమిండియా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్... రోహిత్ శర్మ స్పందన

- భారత టీ20 జట్టు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రాణిస్తాడని రోహిత్ ధీమా
- ముంబై క్రికెట్ వాతావరణం నాయకత్వ లక్షణాలను నేర్పుతుందని వ్యాఖ్య
- సూర్యకుమార్ యాదవ్ స్ఫూర్తిని, శ్రేయస్ నాయకత్వాన్ని ప్రశంసించిన హిట్ మ్యాన్
- టీ20 ముంబై లీగ్ యువ ఆటగాళ్లకు గొప్ప వేదిక అని పేర్కొన్న రోహిత్
- టోర్నీని విజయవంతంగా నిర్వహిస్తున్న ఎంసీఏను అభినందించిన రోహిత్ శర్మ

**నీలగిరి వార్త**

భారత టీ20 జట్టు నూతన కెప్టెన్‌గా నియమితుడైన శ్రేయస్ అయ్యర్‌పై సీనియర్ ఆటగాడు, బ్యాటింగ్ దిగ్గజం రోహిత్ శర్మ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశాడు. ఈ కొత్త బాధ్యతలో శ్రేయస్ తప్పకుండా రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు. అదే సమయంలో, భవిష్యత్ తరాల క్రికెటర్లను తీర్చిదిద్దడంలో టీ20 ముంబై లీగ్ ఒక ముఖ్యమైన వేదిక అని ప్రశంసించాడు.ముంబైలోని వాంఖడే స్టేడియంలో సోబో ముంబై ఫాల్కన్స్, ట్రయంఫ్ నైట్స్ జట్ల మధ్య జరిగిన టీ20 ముంబై లీగ్ మ్యాచ్ సందర్భంగా రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ 36 బంతుల్లో 61 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడి తన జట్టును గెలిపించాడు.ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ, "ముంబై క్రికెట్‌లో ఆడటం ఎన్నో విషయాలు నేర్పుతుంది. ఇక్కడ ఏదీ సులువుగా రాదు. ప్రతిదీ కష్టపడి సంపాదించుకోవాల్సిందే. కెప్టెన్సీ కూడా అలాంటిదే. చుట్టూ ఉన్నవారి గౌరవాన్ని సంపాదించుకోవాలి" అని అన్నాడు.సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్‌ల ప్రయాణాలను ఉదాహరణగా చూపుతూ, "సూర్యను చూడండి, అతను 31 ఏళ్ల వయసులో అరంగేట్రం చేశాడు. అంటే అతను ఎప్పుడూ పట్టు వదల్లేదు. ఇప్పుడు శ్రేయస్ టీ20 కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. గతంలో అతను తన ఫ్రాంచైజీకి, ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించిన తీరు చూస్తే, అతను కూడా మంచి విజయం సాధిస్తాడని నేను కచ్చితంగా చెప్పగలను" అని రోహిత్ తెలిపాడు.ఐపీఎల్‌లో ఆడని చాలా మంది యువ ఆటగాళ్లకు టీ20 ముంబై లీగ్ ఒక గొప్ప వేదిక అని, ఫ్రాంచైజీల యజమానులు ఈ టోర్నీని గమనిస్తారని హిట్ మ్యాన్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అజింక్య నాయక్‌ను, అతని బృందాన్ని రోహిత్ ప్రత్యేకంగా అభినందించాడు.



# బాచుపల్లి ఫ్లైఓవర్ రెడీ








### నేడు ప్రారంభించునున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### మియాపూర్ గండిమైసమ్మ వాసులకు గుడ్ న్యూస్..

### ప్రారంభానికి రెడీగా భారీ ఫ్లైఓవర్, ఇక ఆ రూట్లో ట్రాఫిక్ జామ్‌కు చెక్!

### నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభనికి సిద్ధం...

### 147 కోట్ల వ్యయంతో భారీ ఫ్లైఓవర్....

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

మియాపూర్ గండిమైసమ్మ వాసులకు తీపికబురు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మరో పెద్ద ఫ్లైఓవర్. దీంతో ట్రాఫిక్ కష్టాలకు పూర్తిగా చెక్ పడనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 2026 జూన్ 8న బచ్చుపల్లి ఫ్లైఓవర్‌ను అధికారికంగా ప్రారంభించ నున్నారు . 147 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ 1.3 కిలోమీటర్ల, నాలుగు నుంచి ఆరు లేన్ల ఫ్లైఓవర్, మియాపూర్, నిజాంపేట్, మల్లంపేట్ మరియు గాంధీ మైసమ్మ మధ్య ప్రయాణించే ప్రయాణికులకు ట్రాఫిక్‌ను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో ఉంది.

కీలక ప్రాజెక్ట్ వివరాల లోకి వెలితే ?147 కోట్లు ఖర్చు తో... 1.3 కి.మీ., 4 నుండి 6 లేన్‌లతో ఈ జూఫ్లైఓవర్ ను నిర్మించారు.అత్యంత రద్దీగా ఉండే బచుపల్లి మరియు నిజాంపేట్ మార్గాలను సులభతరం చేస్తుంది, మియాపూర్ మరియు ఇతర ఐటీ కారిడార్లకు నిరంతరాయ అనుసంధానాన్ని కల్పిస్తుంది ఈ ఫ్లైఓవర్.ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంతో పాటు, ముఖ్యమంత్రి పలు ఇతర స్థానిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వాటిలో ఇవి ఉన్నాయి.మియాపూర్ ఫ్లైఓవర్,బాచుపల్లి-మియాపూర్ క్రాస్‌రోడ్స్ అండర్‌పాస్,ఆల్విన్ క్రాస్ రోడ్స్--హాఫీజ్‌పేట్ అండర్‌పాస్, లను ముఖ్యమంత్రి ఈ నెల 8న అధికారికంగా ప్రారంభించానున్నారు.కొత్తగా నిర్మించిన బాచుపల్లి ఫ్లైఓవర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి సుమారు ?147 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ 1.3 కిలోమీటర్ల, నాలుగు లేన్ల ద్విదిశాత్మక ఫ్లైఓవర్, వేలాది మంది ప్రయాణికులకు సిగ్నల్ రహిత ప్రయాణాన్ని అందించడంతో పాటు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని తగ్గించే లక్ష్యాన్ని కలిగి ఉంది.

## కీలక వివరాలు మార్గం ప్రయోజనాలు

మియాపూర్ సిగ్నల్స్ సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లైఓవర్‌ను అధికారికంగా ప్రారంభిస్తారు. నిరాటంకమైన అనుసంధానంతో ఈ ప్రాజెక్ట్ మియాపూర్, నిజాంపేట్, మల్లంపేట్, బోవరంపేట్ మరియు గాంధీమైసమ్మ వైపు ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచడం ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న వాయువ్య హైదరాబాద్ కారిడార్లకు గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో 1.3 కిలోమీటర్ల ఫ్లైఓవర్ డెక్‌తో పాటు, ప్రాంతీయ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ఎగ్జిట్ 4గా ర్యాంపులు మరియు బచుపల్లి--మల్లంపేట రోడ్డు అభివృద్ధి కూడా ఉన్నాయి.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, మియాపూర్ ఫ్లైఓవర్, బచుపల్లి--మియాపూర్ క్రాస్‌రోడ్స్ అండర్‌పాస్, మరియు ఆల్విన్ క్రాస్ రోడ్స్--హాఫీజ్‌పేట్ అండర్‌పాస్‌లతో సహా ఈ ప్రాంతంలోని అదనపు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేస్తారు.

## ట్రాఫిక్ కష్టాలకు ఇక శాశ్వత చెక్.

నిమిషాల్లోనే గమ్యస్థానానికి సాఫీ ప్రయాణం.. భాగ్యనగర వాసుల దశాబ్దాల కల ఇక సాకారం! నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది నిజంగా పండుగ లాంటి తీపి కబురు. విశ్వనగరంగా శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. నగర ప్రజలు ఎప్పుడెప్పుడా అని వేయికళ్లతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయింది. ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధంగా ఉన్న ఈ వంతెన అందుబాటులోకి వస్తే గంటల తరబడి సాగే ట్రాఫిక్ నరకానికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు మియాపూర్-గండిమైసమ్మ రహదారిలోని బాచుపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద రూ.65.53 కోట్లతో నిర్మించిన 1.3 కిలోమీటర్ల పైవంతెన ప్రారంభానికి సిద్ధమైంది. రంగులు, లైటింగ్ వంటి తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ప్రారంభించనున్నారు. ఈ 4 లైన్ల పైవంతెన అందుబాటులోకి వస్తే బాచుపల్లి చౌరస్తాలో సిగ్నల్ ఫ్రీ ప్రయాణం సాధ్యమవుతుంది. దీనివల్ల పీక్ అవర్స్‌లో వాహనదారులకు కనీసం 20 నిమిషాల సమయం ఆదా అవ్వడమే కాకుండా.. రాబోయే 20 ఏళ్ల ట్రాఫిక్ అవసరాలు తీరనున్నాయి.ఐటీ కారిడార్ వైపు వెళ్లే ఉద్యోగులు, ప్రజల రవాణా కష్టాలను తీర్చేందుకు హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ హెచ్ ఎమ్ డి ఏ మరో కీలక ప్రాజెక్టును పూర్తి చేసింది. మియాపూర్-గండిమైసమ్మ కారిడార్‌లో కీలకమైన, రద్దీ ప్రాంతమైన బాచుపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద నూతన పైవంతెన నిర్మాణ పనులు దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం ఫ్లైఓవర్‌పై రంగులు వేయడం, అత్యాధునిక లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు, సైన్‌బోర్డుల అమరిక వంటి చిన్నచిన్న పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ త్వరలోనే పూర్తి చేసి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్లైఓవర్‌ను ఘనంగా ప్రారంభించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు.

నగరంలో సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకపోవడం, వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో నిత్యం ప్రయాణికులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల సమయం, అలాగే సాయంత్రం 5 గంటల తర్వాత ఐటీ కంపెనీలకు, మియాపూర్ వైపు వెళ్లే వాహనాలతో బాచుపల్లి చౌరస్తా నరకాన్ని తలపిస్తోంది. ఈ కూడలి వద్ద సిగ్నల్ పడితే కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయేవి. ఈ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో హెచ్ఎండీఏ ఈ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టింది. ఈ పైవంతెన అందుబాటులోకి రావడం వల్ల బాచుపల్లి చౌరస్తాలో పూర్తిగా సిగ్నల్ ఫ్రీ ప్రయాణం సాధ్యం కానుంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా వాహనాలు సాఫీగా సాగిపోవచ్చు.

ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో మియాపూర్ నుంచి నిజాంపేట, మల్లంపేట, ప్రగతినగర్, గండిమైసమ్మ వైపు ప్రయాణించే వారికి ప్రతిరోజూ కనీసం 20 నిమిషాల విలువైన సమయం ఆదా కానుంది. నిత్యం ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడే ఐటీ ఉద్యోగులకు, స్థానిక కాలనీల నివాసితులకు ఇది పెద్ద ఊరటనిచ్చే అంశం. కేవలం ప్రస్తుత అవసరాలనే కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును రూపొందించారు. బాచుపల్లి, నిజాంపేట, ప్రగతినగర్ పరిసర ప్రాంతాల్లో రాబోయే 20 సంవత్సరాల పాటు పెరిగే ట్రాఫిక్ అవసరాలను తీర్చేలా అంతర్జాతీయ ప్రమాణాలతో దీనిని డిజైన్ చేసినట్లు హెచ్ఎండీఏ స్పష్టం చేసింది.ఫ్లైఓవర్ మొత్తం పొడవు 1.3 కిలోమీటర్లు కాగా.. వెడల్పు 17.5 మీటర్లు. 4 లేన్ల క్యారేజ్‌వేతో విశాలమైన రహదారిగా దీన్ని నిర్మించారు. వయాడక్ట్ భాగం 545 మీటర్లు ఉండగా.. మొత్తం వ్యయం రూ. 65.53 కోట్లు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమైతే హైదరాబాద్ ఐటి కారిడార్ రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు చుట్టుపక్కల ప్రాంతాల రియల్ ఎస్టేట్ రంగానికి కూడా మరింత ఊపునిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# శేరిలింగంపల్లి సమగ్ర అభివృద్ధికి సరికొత్త నాంది:

### నేడే పలు ప్రాజెక్టుల శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర ముఖచిత్రాన్ని మార్చేలా సరికొత్త అభివృద్ధి పనులకు వేదిక సిద్ధమైంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా సోమవారం (08-06-2026) సాయంత్రం 5:00 గంటలకు పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు ఘనంగా జరగనున్నాయి.రూపురేఖలు మారనున్న నియోజకవర్గం ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి కల్పించడంతో పాటు, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ఈ క్రింది కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు:మియాపూర్ చౌరస్తా ఫ్లైఓవర్ ?లింగంపల్లి ఆర్ఓబీ (ఆర్వో బి) ఫ్లైఓవర్?గచ్చిబౌలి ఐఐటీ జంక్షన్ ఫ్లైఓవర్ ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులు.విజయవంతం చేయాలని పిలుపు:నియోజకవర్గ ప్రగతి ప్రస్థానంలో మైలురాయిగా నిలిచే ఈ మహత్తర కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కొండాపూర్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ హృదయపూర్వక ఆహ్వానం పలికారు.

# మాజీ తాండూర్ శాసనసభ్యులు. పైలట్ రోహిత్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్న

# నవాబు పెట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

నవాబ్ పేట్ మండల కేంద్రంలోని పార్టీ బిఆర్ఎస్ కార్యాలయంలో మండల ముఖ్య సలహాదారులు,మాదిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా బీఆర్ఎస్ శ్రేణులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపరు.వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోట్లధిరూపాయల నిధులు తీసుకొచ్చి ఎంతో అభివృద్ధి చేసిన వ్యక్తి అని అన్నారు.అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకను నవాబ్ పేట్ మండల కేంద్రంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పైలెట్ రోహిత్ రెడ్డి అంటే యువతకు స్పూర్తి ఆయన గత 15 సంవత్సరాల నుండి తాండూరు తో పాటు జిల్లా ప్రజల సేవలో ఉన్నాడని అన్నారు.జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి అంటేనే రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శాంత్ కుమార్,పురుషోత్తం, నరేందర్ రెడ్డి,మహేష్ రెడ్డి,కడిచర్ల సుధాకర్,శ్రీకాంత్ గౌడ్,శేఖర్, మాదిరెడ్డిపల్లి ఐదో వార్డ్ మెంబర్ బద్రి,మల్లేష్,వినోద్ ,మాణిక్ రెడ్డి, తలా రీ శేఖర్, అనంతయ్య,అనిల్,నవీన్, బక్కని శేఖర్, కిషోర్,రాజు, బక్కని కుమార్, తదితరులు పాల్గొన్నారు





# తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టైగర్ కృష్ణయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తాండూరు మాజీ ఎమ్మెల్యే యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పైలెట్. రోహిత్ రెడ్డి కి హైదరాబాద్ లోనీ తన నివాసంలో కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత టైగర్ కృష్ణయ్య ఈ సందర్భంగా కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ లోని యంగ్ లీడర్స్ పై తప్పుడు కేసులు బనాయిస్తూ, జైళ్లకు పంపుతున్నారని, కృష్ణయ్య విమర్శించారు. తాండూరు ప్రజలకు , రోహిత్ రెడ్డి గురించి అంత తెలుసునని, కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, రోహిత్ రెడ్డి పై పథకం ప్రకారం తప్పుడు కేసులు నమోదు చే పిస్తున్నారని, అట్లాంటి కేసులు చట్టం ముందు నిలబడవని, గుర్తు చేశారు రేవంత్ రెడ్డి హోమ్ శాఖను తన దగ్గర పెట్టుకొని తనకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ జైళ్లకు పంపుతున్నారని కృష్ణయ్య గుర్తు చేశారు,ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టాకుండా, ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన, తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని గుర్తు చేశారు



# శేరిలింగంపల్లి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలి .

### ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల కోసం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కొత్త హామీలు ఇవ్వడానికి ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. ఐటీ రంగ విస్తరణ, ఫ్లైఓవర్లు, రోడ్ల అభివృద్ధి, మిషన్ భగీరథ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలతో శేరిలింగంపల్లి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిస్థాయి పురోగతి కనిపించడం లేదన్నారు. మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ వాటి అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యలు, రోడ్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయకుండా కొత్త శంకుస్థాపనలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు.అలాగే శేరిలింగంపల్లి రాజకీయాల గురించి మాట్లాడే ముందు స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా అరికేపూడి గాంధీ గారు ప్రస్తుతం ఏ



రాజకీయ పార్టీలో ఉన్నారో, ఆయన రాజకీయ వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. పార్టీ మార్పులు, రాజకీయ అవకాశవాదం గురించి మాట్లాడే నాయకులు ముందుగా తమ వైఖరిని ప్రజల ముందు స్పష్టంగా ఉంచాలని అన్నారు.శేరిలింగంపల్లి ప్రజలు రాజకీయ ప్రసంగాల కోసం కాకుండా అభివృద్ధి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.ప్రజలకు జవాబు చెప్పాల్సిన సమయం వచ్చింది. శంకుస్థాపనల కంటే హామీల అమలే ముఖ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలి. శేరిలింగంపల్లి ప్రజలకు వాస్తవాలు చెప్పి, అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. ఉద్యమకారుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ డిమాండ్ చేసారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం: గురువులకు ఘన సత్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే ఆ గురువులకు నిజమైన ఆనందం, గర్వం కలుగుతాయి" అని విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయులు గిరి మాస్టర్ పేర్కొన్నారు.కొవ్వూరు పట్టణంలోని బి.ఆర్. కల్యాణ మండపంలో ఆదివారం గవర్నమెంట్ బాలుర హైస్కూల్ (1989-90 బ్యాచ్) పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ముప్పై ఐదేళ్ల క్రితం ఒకే క్లాస్‌రూమ్‌లో చదువుకున్న స్నేహితులంతా ఒకే చోట చేరడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.
దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమ చిన్ననాటి గుర్తులను, పాఠశాల నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కాసేపు పాత రోజుల్లోకి వెళ్లిపోయారు. నాడు గురువులు చెప్పిన క్రమశిక్షణ, చూపిన మార్గదర్శకత్వమే నేడు తాము సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడటానికి కారణమని విద్యార్థులు కృతజ్ఞతాపూర్వకంగా చాటుకున్నారు.
గురువందనంఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు సాదరంగా ఆహ్వానించారు. వారి పాదాలకు నమస్కరించి, శాలువాలు కప్పి, స్మారక చిహ్నాలతో ఘనంగా సత్కరించారు.



# రక్తదానం-ప్రాణదానం: తాళ్లపూడిలో రక్తదాన శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, సమాజంలో రక్తం దొరకక ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో తాము ప్రతి ఏటా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తాళ్లపూడి 'మానవత' సేవా సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్దన్, అధ్యక్షులు వెలుబంటి శ్రీనివాస్ పేర్కొన్నారు.స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రాజమండ్రికి చెందిన సంజీవని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొని దాతల నుండి రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ సంస్థ తరపున ప్రత్యేక సర్టిఫికెట్, ఒక మెమొరబుల్ ఫోటో ఫ్రేమ్‌ను బహుమతిగా అందజేశారు. అలాగే ఉచితంగా బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వివరాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంజీవని బ్లడ్ బ్యాంక్ చైర్మన్ నాని ప్రత్యేకంగా హాజరయ్యారు. మానవత సంఘ సభ్యులు రక్తదాతలకు అవసరమైన సేవలందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
21వ సారి రక్తదానం చేసిన రజాక్‌కు అభినందనలు తాళ్లపూడిలో డయాగ్నోస్టిక్ ల్యాబ్ నిర్వాహకుడిగా పనిచేస్తున్న రజాక్, మానవత సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంప్‌లో తన 21వ సారిలిరక్తదానాన్ని అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక స్పృహను అభినందిస్తూ, ఏ.ఎస్.ఓ జోడాల ఆధ్వర్యంలో రజాక్‌ను ఘనంగా సత్కరించారు.



# ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్ ఆవిష్కరించిన గణేష్ ముదిరాజ్ ..

## మూవీ ఘనవిజయం సాధించాలని ఆకాంక్ష..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్‌ను ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ చిత్రంలో అంజి హీరోగా, స్మార్ట్ సుప్రియ హీరోయిన్‌గా నటించగా, అరుణ్ చిరుమణి కథా రచయిత మరియు దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందుతూ ఘన విజయాన్ని సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాననీ, చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వై. నితిన్, శంకర్, సాయి నరసింహ, నీలకంఠ, చిన్న నాని, నరసింహ, చింటూ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం కోసం బీసీలు ఏకమై అధికారం సాధిద్దాం..





## ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి.. బీసీ ఐక్యవేదిక డిమాండ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

బీ.సీ.కులాల బీ. సీ.సంఘాల తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యాలయం శేరిలింగంపల్లి నేతాజీ నగర్ గుల్మోహార్ పార్క్ లో రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చంద్రయాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యవర్గంలో ఇంకొంతమంది ముఖ్యులను చేర్చుకొని ఐక్య వేదిక బలోపేతంగా తయారుచేసి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక న్యాయం కొరకు పోరాటాలు చేసి బీసీలకు ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్ని రంగాల్లో న్యాయం కోసం బీసీలు ఏకమై అధికారం సాధిద్దామని బేరి రామ్ చంద్రయాదవ్ పిలుపునిచ్చారు. ఆశయం, పెద్దలు , యువత అనేక మంది ప్రసంగిస్తూ న్యాయ పోరాటానికి సిద్ధం అని మద్దతు పలికారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం అయ్యేవరకు పోరాటం చేస్తామని ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్నింట బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఈ ఉద్యమంలో భాగస్వాములై మీరందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాల కోసం జరిగిన పోరాటంలో తెలంగాణ సాధించినను సామాజిక న్యాయం ఇంతవరకు లేదు. నిరుపేదలు పేదలుగానే ఉన్నారు అగ్రవర్ణాల వాళ్లే ఏలుచున్నారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ఇవ్వలేదు అందుకని న్యాయపోరాటం తప్పదు ప్రతి ఒక్కరు కూడా ఈ బిసి ఉద్యమం న్యాయం కోసం పోరాటంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం అన్నింట న్యాయం జరిగే వరకూ పోరాడుదామని తెలుపడం జరిగింది. బీసీలకు బడ్జెట్లో మేమెంతో మాకంతబడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం త్వరగా విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సంగారెడ్డి బీ.సీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఓ.నర్సింహులు, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, పెద్దలు వెంకటేశ్వర్లు, జిన్నారం మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, బహుజన జే.ఏ.సీ వైస్ చైర్మన్ నర్సింగ్ రావు మిగతా ముఖ్యులు ప్రసంగించడం జరిగింది. ముఖ్య సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ కార్యవర్గంలో కొంతమంది ముఖ్యమైన వారిని చేర్చుకొని పాత పది జిల్లాల్లో బీసీ ఐక్యవేదిక కార్యవర్గాలు ఏర్పాటు చేసి పోరాటం చేద్దామని సామాజిక ఆర్థిక మరియు అన్ని రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందే విధంగా ఉద్యమిద్దామని పిలుపునివ్వడం జరిగింది. కార్యవర్గ సమావేశంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు సంగారెడ్డి జిల్లా బిసి అధ్యక్షులు నర్సింలు యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్ యువజన సంఘం అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బహుజన చేసి వైస్ చైర్మన్ నర్సింగ్ రావు నాన్నకు రామ్ గూడ సురేష్ కుమార్, జిన్నారం నర్సింగ్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు మున్నూరు కాపు సంఘం సందీప్ మనోజ్ ముదిరాజ్ మల్లేష్ ముదిరాజ్, శేరిలింగంపల్లినాయి బ్రాహ్మణ అధ్యక్షులు సంఘం తెలుగు యువత తదితరులు పాల్గొని నర్సింగరావు పాటతో మరియు వందన సమర్పణతో కార్యవర్గ సమావేశం ముగిసింది.

# ఘనంగా పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..





- శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..

- పైలెట్ మణికొండ నివాసం వద్ద అభిమానుల కోలాహలం..

- తాండూరులో జిల్లా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ, పైలెట్ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న నాయకులు..

**తాండూరు, జూన్ 7 నీలగిరి వార్త :**

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని మణికొండ నివాసంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆదివారం తాండూరు నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రోహిత్ రెడ్డి అభిమానులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినం సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, తాండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి, వికారాబాద్ మాజీ జడ్పీటీసీ ప్రమోదిని, సతీమణి ఆర్తి రెడ్డి, రితేష్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొనగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన పైలెట్ రోహిత్ రెడ్డి మరింత ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు తైక్వాండో దోహదం

- సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ కుమారుడు శ్రీనివాస్ కి మెడల్, బెల్ట్, సర్టిఫికెట్స్ అందజేత



**తాండూరు, జూన్ 7 :**

బాలబాలికల స్వీయ ఆత్మరక్షణకు తైక్వాండో ఎంత గానో దోహదపడుతుందని మాస్టర్ మనోహర్ అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం శివమ్ హై స్కూల్ లో ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ కుమారుడు శ్రీనివాస్ కి మెడల్, బెల్ట్, సర్టిఫికెట్లను మాస్టర్ మనోహర్ చేతుల మీదుగా అందుకున్నారు. శ్రీనివాస్ గత రెండు సంవత్సరాలుగా నుంచి గ్రాండ్ మాస్టర్ మనోహర్ వద్ద తైక్వాండోలో శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ విభాగంలో నాన్ చాక్, స్టిక్, స్పీడ్ ఫైటింగ్, కిక్స్, త్రోస్, లాక్స్, జూడో, ఫ్లైయింగ్ కిక్స్ శిక్షణ తీసుకుంటూ శ్రీనివాస్ గ్రీన్ బెల్ట్ సాధించాడు.ఈ సందర్భంగా మాస్టర్ మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు విద్యతోపాటు ఆత్మరక్షణ విద్య అత్యంత ప్రధానమ న్నారు. ఈ తైక్వాండో ద్వారా స్వీయరక్షణతో పాటు మానసిక ధృఢత్వం, శారీరక వికాసం, క్రమశిక్షణ, ఆత్మ స్థైర్యం పెంపొందు తాయన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ కుశాల్, తైక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు.

# వేములవాడ సింధు పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని చక్కపల్లి గ్రామంలో వేములవాడ సింధు పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు ఎండి పీడియాట్రిక్ నీలోఫర్ పాల్గొని సుమారు 100 మంది చిన్న పిల్లలను పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు టానికులు అందించడం జరిగినది. మానసిక మరియు శరీరక ఎదుగుదల పిల్లల వ్యాక్సినేషన్ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాన్ని చెక్కపల్లి సర్పంచ్ అడ్డిక లక్ష్మీ శ్రీనివాసరెడ్డి ఉప సర్పంచ్ కాదాసు అనిల్ ప్రారంభించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ ఆర్ఎంపి డాక్టర్ రాజేందర్ డాక్టర్ సింధు ఎండీ పీడియాట్రిక్ ని మా చెక్కపల్లి గ్రామంలో కి మా ఆహ్వానాన్నీ గ్రామ పిల్లలకు ఉచిత వైద్య సేవలు మందులు అందించినందుకు ప్రత్యేకమైన అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు. కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ హాస్పిటల్ నిర్వాహకులు పత్తిపాక శ్రీనివాస్. మల్యాల పరశురాములు ఆముదాల కిషన్ పార్వతి అరుణ్ దుస కృష్ణ. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు







# అకాడమీ పేరుతో లక్షల్లో వసూలు.

## ఇంటర్ విద్యార్థులకు ఉద్యోగులు ఏరా.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి( సతీష్ )**

కరీంనగర్ పట్టణంలో పుట్టగొడుగుల కోచింగ్ సెంటర్ లు,ఇంటర్ చదువులు అంటూనే అకాడమీ కోచింగ్ పేరుతో వసూలు... విద్యార్థులకు. ఇంటర్ చదువుతే ఏమొస్తుందని అకాడమీ కోచింగ్ తీసుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని చెప్తూనే,ఒక్కొక్క విద్యార్థి నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు కరీంనగర్ పట్టణంలో పుట్టగొడుగులుగా వెలిసిన కోచింగ్ సెంటర్లు అకాడమీ కోచింగ్ సెంటర్ కోచ్ రిటైర్డ్ ఆర్మీతో కోచింగ్ ఇవ్వాల్సిన అకాడమీలు ఇప్పుడు కాలేజీలో, స్కూల్లో, చెప్తున్నా పిటిలను తీసుకొచ్చి కోచింగ్ ఇప్పిస్తున్నారు. కరీంనగర్ చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివస్తున్న విద్యార్థులు.. ఒక్కసారి ఆలోచించండి పై చదువులతో ఉద్యోగం వస్తుందా... అకాడమీతో లక్షల రూపాయలు పెట్టి కోచింగ్ తీసుకుంటే వస్తుందా.. అని ఆలోచించండి.. కొన్ని అకాడమీలలో సరైనవసతి లేక ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు
ఆరోపిస్తున్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన అందిస్తామని చెప్పి, వాస్తవానికి తాత్కాలిక అధ్యాపకులతో తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సంస్థలు ప్రభుత్వ అనుమతులు లేకుండానే కోచింగ్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని ప్రజలు అంటున్నారు. అదేవిధంగా హాస్టల్, రవాణా, స్టడీ మెటీరియల్ పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తున్నప్పటికీ, తగిన సదుపాయాలు కల్పించడం లేదని



విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఫలితాల్లో అగ్రస్థానాలు సాధించిన విద్యార్థుల పేర్లను ప్రచారానికి ఉపయోగించి, కొత్త అడ్మిషన్ల కోసం ఆకర్షిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు కోచింగ్ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే అక్రమాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# ఏఆర్సిసిఎం అకాడమీ కుంగ్‌ఫూ అకాడమీలో బెల్ట్ టెస్ట్ ప్రతిభ చాటిన విద్యార్థులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఏఆర్సిసిఎం అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్స్ గగ్గురి దివ్య, స్కైలాబ్ నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ఏఆర్సిసిఎం అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్స్ గగ్గురి దివ్య, స్కైలాబ్ నేతృత్వంలో బెల్ట్ టెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి వివిధ బెల్ట్‌లను సాధించారు సీనియర్ బ్లాక్ బెల్ట్ విభాగంలో రోషిని, సుదీష్ణ, మన్విత, నక్షత్ర, రిష్మిక, మధుమిత, శ్రీనిధి, హంసిని, ప్రవీణ్, సృజన్‌లు విజయవంతంగా బ్లాక్ బెల్ట్ సాధించారు. బ్రౌన్ బెల్ట్ విభాగంలో శివరామకృష్ణ ప్రతిభ కనబర్చి బెల్ట్‌ను పొందారు.అదే విధంగా నిహాంత్ శ్రీమహాదేవి, వేదాంషి లలిన్, నిత్యాంత్, హన్విక, హన్వి, విధాత్రి, చిన్మయ్, ఆదర్శ్, రితిక్, అశ్విక్, శ్రేయనిష్, వర్షిత్, శ్రేయాన్, విశ్వశ్రీ, శౌర్య, హర్షిణి, సాయినిత్య, చక్రిక, బ్రీతిక, నైత్విక్, ఈశ్వర్, ఐశ్వర్యరాయ్, హర్షవర్ధన్, లాక్షిక, దేవిశ్రీ, రిషి, అక్షయ, దీక్షిత, శివతేజ, హన్ను, హనుష, విన్సీ, విక్షిత్ రానా తదితరులు కలర్ బెల్ట్ విభాగంలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బెల్ట్‌లు సాధించారు ఈ సందర్భంగా విద్యార్థులు నంచాక్స్, కర్రసాము కత్తిసాము ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సమ్మర్ క్యాంప్‌లో భాగంగా కుంగ్‌ఫూతో పాటు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అందించినట్లు మాస్టర్ దివ్య తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మరక్షణ విద్య ప్రతి ఒక్కరికీ అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. అలాగే శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. బెల్ట్‌లు సాధించిన విద్యార్థులను ఏఅర్సీఎం అకాడమీ మాస్టర్స్ పిట్టల లత, శ్రావణలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ గోగులోతు



ప్రకాష్, తల్లిదండ్రులు అభినందించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# గాలి దుమారం రహదారిపై కూలిన చెట్లు

## గంటల్లోనే తొలగించిన రూరల్ ఎస్సై వెంకట్రాజం

## తీవ్ర గాలి వాన కారణంగా చెట్లు రోడ్డు పై విరిగి పడ్డాయి


## వేములవాడ రూరల్ పోలీసులు ఆధ్వర్యంలో క్లియర్ అయిన నాగయ్యపల్లె రహదారి...

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలో ఆదివారం సాయంత్రం వీచిన భారీ గాలి దుమారం రహదారులను అస్తవ్యస్తం చేసింది. ఈదురు గాలుల తాకిడికి నాగయ్యపల్లె నుంచి మర్రిపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం అందుకున్న వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం వెంటనే అప్రమత్తమయ్యారు. సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జేసీబీ సహాయంతో రహదారికి అడ్డంగా పడిన చెట్లను తొలగించి, ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించారు. పోలీసుల వేగవంతమైన స్పందనతో కొద్దిసేపటికే వాహనాల రాకపోకలు పునరుద్ధరించ బడ్డాయి. అత్యవసర సమయంలో ప్రజలకు అండగా నిలిచిన పోలీసుల చొరవపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.





# కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ శిక్షణ, సమీక్షా సమావేశం ఘనంగా









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేక శిక్షణ, సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్, టీపీసీసీ అధికార ప్రతినిధి, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ.బీఎల్ఏ లే పార్టీకి బలమైన పునాది.ఓటర్ జాబితాలో సవరణలు చేయడానికి కానీ ఓటర్ లిస్టులో కొత్తవారిని చేర్చడానికి ( బీఎల్ఏ) ఉన్న అధికారం, ముఖ్యమంత్రి కూడా లేదు.బీఎల్ఏ ప్రాధాన్యతబూత్ లెవెల్ ఏజెంట్ అనేది పార్టీకి కళ్లు, చెవులూ వంటిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి వ్యవస్థ అత్యంత కీలకమని అన్నారు. ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని ఓటర్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు జాబితాలో తప్పులు, లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిచేసే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.బూత్ స్థాయిలో పార్టీ క్యాకలాపాలు బలోపేతం కావాలంటే బీఎల్ఏలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి బూత్ స్థాయి నిర్మాణమే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ.ఓటరు జాబితాపై అప్రమత్తత అవసరం.ఎన్నికల విజయానికి బూత్ స్థాయి నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు.ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలపై బీఎల్ఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పార్టీ సిద్ధాంతాలను గ్రామాలు, కాలనీలు, వార్డుల స్థాయికి తీసుకెళ్లడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు.టీపీసీసీ స్పోక్ పర్సన్, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ.బీఎల్ఏ బాధ్యతలు, విధులపై సమగ్ర శిక్షణ ఇవ్వడం, రాజ్యాంగాన్ని కాపాడటానిక ి.బీఎల్ఏల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, డిజిటల్ విధానాల వినియోగం తదితర అంశాలపై సమగ్ర శిక్షణ కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తున్నాం.ప్రతి బీఎల్ఏ తన బూత్ పరిధిలోని ప్రతి కుటుంబంతో సంబంధాలు కొనసాగించాలని, కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయించడంతో పాటు అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించే బాధ్యత బీఎల్ఏలపై ఉంటుందని వివరించారు.ఓటరు జాబితా పరిరక్షణ, ఓటర్లతో నిరంతర సంబంధాలు, పార్టీ కార్యక్రమాల ప్రచారం, ప్రజా సమస్యల గుర్తింపు, ఎన్నికల సమయంలో సమర్థవంతమైన నిర్వహణ వంటి అంశాల్లో బీఎల్ఏలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సందీప్, కౌన్సిలర్లు అంజాద్, లడ్డు, అఖిల, ఫెరోజ్ సుల్తానా, కళ్లెం సావిత్రి, యూనుస్, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌనె శ్రీనివాస్, సుదర్శన్, మండల అధ్యక్షులు కృష్ణ రావు, నరేందర్ రెడ్డి, రాజగౌడ్, నౌసిలాల్, శ్రీనివాస్, రమేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, నా సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు కన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశిక్షణ అభియాన్ ముగింపు లో మధ్యప్రదేశ్ బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ మురళీధర్ రావు.







మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి.

బిజెపి ప్రతి కార్యకర్త సిద్ధాంతం కోసం దేశం కోసం పనిచేస్తారు.

బిజెపి పార్టీ దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న పార్టీ.

కార్యకర్తల బలిదానలతో నిర్మాణం జరిగిన పార్టీ.

పోలుసాని మురళి ధర్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల లో రెండు రోజుల పండిట్ దీనదాయల్ ప్రశిక్షణ అభియాన్ ముగింపు సమావేశం లో మురళీధర్ రావు మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి, డా కాసం వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు,కొప్పు బాషా రాష్ట్ర కార్యదర్శి, డా టి రాజేశ్వర్ రావు మాజీ మేయర్ హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు."దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత రాజకీయ, సామాజిక సవాళ్లు" అనే అంశంపై ఆయన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు.

దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు సిద్ధాంతాలు లేకుండా, కేవలం కుటుంబ స్వార్థం, అవినీతి పునాదులపై నడుస్తున్నాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఇటువంటి శక్తులపై బీజేపీ సైద్ధాంతికంగా పోరాడాలని పిలుపునిచ్చారు.దేశంలో అంతర్గత భద్రతకు ముప్పు కలిగించేలా సాగుతున్న కుట్రలను, విచ్ఛిన్నకర శక్తుల వ్యూహాలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందన్నారు.సమాజాన్ని కులాలు, మతాల పేరుతో విభజించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న శక్తుల పట్ల ప్రజలను చైతన్యవరచాలన్నారు. సామాజిక మాధ్యమాలు వేదికగా దేశ వ్యతిరేక శక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తూ యువతను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని, దీనిని అడ్డుకోవడానికి బీజేపీ డిజిటల్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నైపుణ్యంతోనే సంస్థాగత బలోపేతం, కార్య విస్తరణే మన ప్రధాన లక్ష్యం 'పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్' లో పార్టీ సైద్ధాంతిక పునాదులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో మరియు నూతన విభాగాలకు కార్యకలాపాలను విస్తరించడంలో ప్రతి కార్యకర్త పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 'అంత్యోదయ' సిద్ధాంత స్ఫూర్తితో, సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడటమే ఈ కార్య విస్తరణ యొక్క ముఖ్య ఉద్దేశమని వారు వివరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,డా టి రాజేశ్వర్ రావు,కొండేటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, జలగం రంజిత్,శిబిరం ప్రబంధక్ రత్నం సతీష్ షా, రాష్ట్ర నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి,కంభంపాటి పుల్లారావు, మల్లాడి తిరుపతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, ఎరుకల రఘునారెడ్డి,జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులపై వివక్ష చూపడం దురదృష్టకరం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చేనేత సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమని చేనేత రంగ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు, సహకార సంఘాల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చేనేత రంగం లక్షలాది కుటుంబాలకు జీవనాధారమని, అయినప్పటికీ ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. చేనేత సహకార సంఘాల బలోపేతం కోసం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు:

1. జీఓ నెం.1ను యథావిధిగా అమలు చేయాలి.
2. టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.
3. చేనేత సంఘాలను రక్షించాలి.
4. చేనేత సమాజాల తీర్మానాలను అమలు చేయాలి.
5. డిఫెక్ట్ సిస్టమ్‌ను మాఫీ చేయాలి.
6. నష్టపోయిన సంఘాలను పునరుద్ధరించాలి.

చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సహకార సంఘాలకు ఆర్థిక బలం చేకూర్చాలని వారు కోరారు. లేనియెడల దశలవారీగా ఉద్యమం చేపడతామని తక్షణమే ప్రభుత్వం తక్షణమే ౹జుూజూ అప్పగించాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చేనేత సంఘాల నాయకులు, సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆమ్ ఆద్మీ పార్టీ నేత స్వర్ణకు మాతృవియోగం





**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 7**

: ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావుకు మాతృ యోగం కలిగింది. ఆయన తల్లి స్వర్ణ నరసమ్మ (85) ఆదివారం ఉదయం కన్నుమూశారు. వయోవృద్రాలు కావడంతో విపరీతమైన ఎండలకు ఆమె అనారోగ్యానికి గురై శ్వాస పీల్చుకోవడంలో ఇబ్బందులు ఏర్పడి ఆమె ఇంటి వద్దనే మృతి చెందారు.ఆమెకు ముగ్గురు కుమారులు, స్వర్ణ సుబ్బారావు, స్వర్ణ వెంకటేశ్వర్లు, స్వర్ణ శ్రీనివాస్ లు ఉన్నారు. గత మూడున్నర సంవత్సరాల క్రితం తన భర్త స్వర్ణ నారాయణ(88) మృతి చెందారు. స్వర్ణ నారాయణ యుక్త వయసులో రైతుగా జీవనం కొనసాగిస్తూనే అప్పట్లో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న మల్లెల వెంకటేశ్వర్లు దళానికి తమ పొలాలలో భోజన సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆశ్రయం ఇచ్చేవారు. అప్పటినుంచి విప్లవోద్యమం పట్ల స్వర్ణ నరసమ్మ కూడా సానుభూతితో ఉంటూ స్వతహాగా అత్యంత ధైర్యవంతురాలు కావడంతో అజ్ఞాత దళాలకు ఆశ్రయం ఇచ్చిన సందర్భాలలో సైతం పోలీసులకు, ఇతర ప్రభుత్వ నిఘా సంస్థలకు ఏమాత్రం వెరవకుండా, ధైర్యంగా సమాధానాలు చెబుతూ తన ఇంట్లో ఆశ్రయం పొందిన దళ సభ్యులను విప్లవోద్యమ నాయకులను కాపాడుకునేవారు. అదే సాంప్రదాయాన్ని ఆమె కుటుంబ సభ్యులు పాటిస్తూ వచ్చారు ఆమె పెద్ద కుమారుడు స్వర్ణ సుబ్బారావు సిపిఐ (ఎంఎల్) పార్టీలో పని చేస్తూ వచ్చారు. ఆ తర్వాత కాలంలో సుబ్బారావు పార్టీ లో చేరి జిల్లా అధ్యక్షులుగా సేవలను అందిస్తున్నారు. ఆనాటి విప్లవద్యమానికి నరసమ్మ అన్ని విధాలుగా సహకరిస్తూ కొనిజర్ల మండల ప్రాంతంలో ఉద్యమానికి అండదండగా నిలిచారు. ఆమె మృతి చెందడంతో పలు విప్లవోద్యమ నాయకులు ఆమెకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.స్వర్ణ నరసమ్మ మృతి పట్ల సిపిఎం సంతాపంస్వర్ణ నరసమ్మ మృతి పట్ల సిపిఎం పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆదివారం కొనిజర్ల మండల పెద్ద గోపతి గ్రామంలో ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, గోపి, స్థానిక సిపిఎం నాయకులు చింతనిపు వెంకయ్య, దండు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకుల సంతాపంస్వర్ణ నరసమ్మ మృతి పట్ల టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం పెద్ద గోపతి గ్రామంలో భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.కవులు కళాకారులు జర్నలిస్టుల సంతాపం ప్రముఖ కవులు, రచయితలు ఎన్ తిర్మల్, కట్టెకోల చిన నరసయ్య, గాయకుడు సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు వేదగిరి శ్రీనివాసరావు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఖాసిం తదితరులు నరసమ్మ మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించారు ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# పేదలకు 1884 రోజులుగా అన్నదానం పంపిణీ

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1884 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమన్న ఆలయం వద్ద 50 మంది పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగాలి డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్, నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు









Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

## బావుసాయిపేట గ్రామంలో సింధు హాస్పిటల్ వేములవాడ వారి ఉచిత వైద్య సేవలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో సింధు హాస్పిటల్ వేములవాడ వారి ఉచిత వైద్య సేవలు చిన్న పిల్లలు కి ఉచిత వైద్యం మరియు మందుల పంపిణి చేయడం జరిగింది. సింధు హాస్పిటల్ వారు ఇంత సేవ చేయడానికి వచ్చిన హాస్పిటల్ బృందానికి తిక్కల నవీన్ ఉపసర్పంచ్ బావుసాయిపేట ఘనంగా సన్మానం చేయడం ఈ కార్యక్రమంలో బైరాగోని నందు గౌడ్ ఊరడి రమేష్ యాదవ్ షేక్ నజీర్ మరుపక సునీత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

సోమవారం మియాపూర్ చౌరస్తా లో జరుగనున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ తో కలిసి సభ ఏర్పాట్లను కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పర్యవేక్షించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు సైబరాబాద్ మున్సిపల్ కార్యాలయం శంకుస్థాపన మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు.ఈ సందర్భంగా మియాపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ పనులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో పరిశీలించి పోలీసు మరియు మునిసిపల్ అధికారులకు సమన్వయం పరుస్తూ పలు సలహాలు సూచనలు, తెలియజేశారు.





## శ్రీ హరిహర నాధుల ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

131 డివిజన్ కుత్బుల్లాపూర్ – వెంకటేశ్వర నగర్‌లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ హరిహర నాధుల ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్, 131వ డివిజన్ కె.ఎం. గౌరీష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి , రమేష్ , భగవాన్ రెడ్డి , వై రాజు అలాగే వెంకటేశ్వర నగర్ కాలనీ పెద్దలు కృష్ణారెడ్డి రాంబాబు , సురేందర్ రెడ్డి శ్రీనివాస్ వీరయ్య , జగదీశ్వరరావు పుండరీకం , జంగయ్య , మధుసూదన్ రెడ్డి , డి ఎస్ ఎన్ రెడ్డి రామకృష్ణ, సురేందర్ రెడ్డి , నాగదీప్ , రమణమూర్తి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకం

### సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

### డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుష్పాల భాస్కర్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన “ఆత్మ గౌరవ సభ” కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుష్పాల భాస్కర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్న కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలని కొనియాడారు.
కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సభలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా, పిల్లల విద్య, వృద్ధాప్య పెన్షన్లు, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాలను కోరారు.డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుష్పాల భాస్కర్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ వారికి గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు.సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు





ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఈనెల జూన్ 9న సైబరాబాద్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

### బాచుపల్లి మండల సిఐటియు కన్వీనర్ రాథోడ్ సంతోష్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

ఈనెల జూన్ 9న సైబరాబాద్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బాచుపల్లి మండల సిఐటియు కన్వీనర్ రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుంది అని అన్నారు. ఈసందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకించాలన్నారు.మున్సిపల్ కార్మికులందరిని పర్మినేంట్ చేయాలి. కనీసవేతనం రూ.26,000/లు అమలు చేయాలని, సైబరాబాద్ కార్పొరేషన్లలో పని చేస్తున్న కార్మికులందరికి జిహెచ్ఎంసిలో చెల్లిస్తున్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.
ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని 60 సం॥రాల వయస్సు పైబడిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ. 10 లక్షలు, వారసులు లేని వారికి రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.30,000/-లు మట్టి ఖర్చులతో పాటు ఆదివారాలు, పండుగ సెలవులు వారాంతపు సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.
మూడు కార్పొరేషన్ల పరిధిలోని ఎస్.ఎఫ్.ఎ.లకు, జవాన్లకు వర్క్ ఇనిస్పెక్టర్లకు ప్రమోషన్లు కల్పించడం తో






పాటు మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంలో మార్పులు చేయాలని పని ప్రదేశాల వద్దనే వన్ టైం హాజరు తీసుకోవాలని ప్రభుత్వం ను రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని సద్వినియోగం చేసుకోవాలి.

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చింతల్ డివిజన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా చింతల్ డివిజన్ కు చెందిన టి. విజయలక్ష్మీ భర్త టి.సురేష్ రూ. 1,25,000/-(ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా ఈరోజు లబ్ధిదారులకు మాజీ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు బస్వరాజ్, కేపీ.వెంకటేష్, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్ గుప్తా, సామ్రాట్ లు ఎల్వోసీ పత్రాలను అందజేశారు.




## ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీ నగర్ పరిధిలోని ఠాగూర్ హై స్కూల్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో, ప్రసిద్ధ అలీవ హాస్పిటల్ సౌజన్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారుఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారుఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను వారి నివాస ప్రాంతాలకే తీసుకువచ్చి అందించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. నిరుపేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమఉచిత పరీక్షలు మందులు వైద్య శిబిరానికి విచ్చేసిన వందలాది మంది స్థానిక ప్రజలకు అలీవ హాస్పిటల్ నిపుణులైన వైద్య బృందం ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ ని, అలీవ హాస్పిటల్ డాక్టర్లను, పారామెడికల్ సిబ్బందిని హన్మంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.



# హయత్ నగర్ లో వైభవంగా సాంక్టస్ వరల్డ్ స్కూల్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

చిన్నారుల సమగ్ర అభివృద్ధి,సృజనాత్మకత న్యాయమైన విద్యా ప్రమాణాలే లక్ష్యంగా హయత్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సాంక్టస్ వరల్డ్ స్కూల్ ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ప్రముఖులు, విద్యావేత్తలు తల్లిదండ్రులు సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పిన్లాండ్ కాన్సుల్ జనరల్ ఎరిక్ ఎఎఫ్ హాలస్ట్రామ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ యాజమాన్యం తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభం సాంక్టస్ వరల్డ్ స్కూల్ వంటి సంస్థలు విద్యార్థులలో ప్రపంచ దృష్టి కోణాన్ని పెంపొందించి భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దుతాయని విశ్వసిస్తున్నామన్నారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ..విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన తరగతి గదులు,ప్రయోగశాలలు క్రీడా సదుపాయాలు, మరియు డిజిటల్ లెర్నింగ్ ఈ పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తాయని తెలిపారు. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటుచేసిన ఈ విద్యాసంస్థలు విద్యార్థులకు న్యాయమైన విద్యుత్ తో పాటు సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను పెంపొందించే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు, విద్యావేత్త లు, తల్లిదండ్రులు ,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.






# ధన్నారంలో సంపూర్ణ మద్యపాన నిషేధం ఏకగ్రీవ తీర్మానం

**ప్రతి గ్రామం ధన్నారం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడే మీ గ్రామం కూడా బాగుపడుతుంది**

**అమ్మినవారికి ఐదు లక్షలు కొనుగోలు చేసిన వారికి రెండు లక్షల జరిమానా**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డు ధన్నారం గ్రామంలో గ్రామస్తులు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. రేపటి నుండి గ్రామంలో మద్యం, గుట్కా మరియు ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు, కొనుగోళ్లు, సేవించడం పూర్తిగా నిషేధిస్తున్నట్లు గ్రామ సభలో ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే మద్యం అమ్మేవారికి రూ. 5 లక్షలు, కొనుగోలు చేసేవారికి రూ. 2 లక్షల జరిమానా విధిస్తామని కమిటీ హెచ్చరించింది. గ్రామస్తులంతా కలిసి 'మద్య నిషేధ అమలు కమిటీ'ని ఏర్పాటు చేసి, 24 గంటల నిఘాను కట్టుదిట్టం చేశారు. యువత భవిష్యత్తును, కుటుంబాలను కాపాడుకునేందుకు తీసుకున్న ఈ నిర్ణయానికి ఎక్సైజ్, పోలీస్ శాఖలు సహకరించాలని గ్రామ పెద్దలు కోరారు.దాన్నారం గ్రామ ప్రజలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని మీ మీ గ్రామాలలో కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడే మీ గ్రామాలు బాగుపడతాయి. ఈ కార్యక్రమంలో. గ్రామస్తులందరూ పాల్గొన్నారు.



# ఫిట్ ఇండియా మరియు ప్రపంచ సైకిల్ దినోత్సవం

**కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్, పెద్దాపురం**

**ఎస్డిపిఓ శ్ ఏబిజి తిలక్ మరియు జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావు**

**ఆదేశాల ప్రకారం కార్యక్రమాన్ని జగ్గంపేట పోలీసులు నిర్వహించారు**

**జగ్గంపేట నీలగిరి వార్త జూన్ 7**

ఈరోజు ప్రపంచ సైకిల్ దినోత్సవం మరియు ఫిట్ ఇండియా మూమెంట్ లో భాగంగా జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావు, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు సిబ్బందితో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శారీరిక దృఢత్వాన్ని, ఆరోగ్యకర జీవనశైలిని, పర్యావరణ పరిరక్షణ కల్పిస్తాదన్నారు ఈ యొక్క సైకిల్ ర్యాలీ జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద నుంచి మొదలుకొని సర్వీస్ రోడ్ మీదుగా జేవియర్ జంక్షన్ నుంచి జగ్గంపేట మెయిన్ రోడ్, గోకవరం రోడ్డు మీదుగా నిర్వహించారు... పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు సైకిల్ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు...

# ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి.సిపిఎం డిమాండ్.**

**యాదాద్రి భువనగిరి జిలా నీలగిరి వార్త ,జూన్ 07: రామన్నపేట,ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు. సిపిఎం.రామన్నపేట పట్టణ కమిటీ సమావేశం శనివారం రాత్రి గాదె నరేందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు సిపిఎం పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు వృద్ధాప్య వితంతు పెన్షన్లు ఇవ్వాలని గతంలో జరిగిన గ్రామసభల్లో 400 మంది. ఇండ్ల దరఖాస్తులు చేసుకోవడం జరిగింది అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు. పద్మశాలి కాలనీలో మంచినీటి నూతన ట్యాంకును. నిర్మించాలి. సాకరికుంట నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు వరద కాలువ నిర్మించాలి. 14వ,వార్డులో కోర్టు కాలనీ నుండి పెద్దమోరీ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి. నేతాజీ క్లబ్ స్థలం అన్య క్రా తం,కాకుండా కాపాడి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు పట్టణ కేంద్రంలో వాటర్ ప్లాంట్ నిర్మించి ఎన్నికల హామీలు నెరవేర్చాలని ప్రజా ప్రతినిధులను అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు భావండ్ల పెల్లి బాలరాజు, గాదె నరేందర్, గొరిగే.సోములు,సి.ఐ. టీ.యు నాయకులు పల్లె సత్యం,ఆముదా ఆంజ నేయులు,తరిగొప్పుల వెంకటరెడ్డి,గంజి అశోక్, కుందూరు వెంకటేశ్,రసాల రమేష్,అప్పం సంతోష్, కడారి రాములు తదితరులు పాల్గొన్నారు..




# వెంకట్రావుపేట్ వీడీసీ సభ్యుడిగా భూరం రాజేష్, మాల సంఘం అధ్యక్షుడిగా రాజ్ కుమార్ ఎన్నిక ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్

**మెట్ పల్లి, జూన్ 07 నీలగిరి వార్త :**

మెట్ పల్లి పట్టణంలోనీ వెంకటరావుపేట్ గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యుడిగా ఎన్నికైన భూరం రాజేష్, అలాగే మాల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన భూరం రాజ్ కుమార్‌లను ఆదివారం స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన భూరం రాజేష్, భూరం రాజ్ కుమార్ ఇద్దరూ ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధిలో వీడీసీ సభ్యుడి పాత్ర ఎంతో కీలకమని, అందరినీ కలుపుకుంటూ వార్డు, గ్రామ సమస్యల పరిష్కారానికి రాజేష్ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా, మాల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన రాజ్ కుమార్ సమాజ సేవలో సంఘం బలోపేతానికి నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం భూరం రాజేష్, భూరం రాజ్ కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ సహకారంతో గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంఘం ప్రతినిధులు, యువకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ఎన్నికైన కార్యవర్గా సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూరం సురేష్ కుమార్, బైన శ్రీనవాస్, కొమ్మిరెడ్డి మోహన్ రెడ్డి, భూరం సురేష్, దికొండ రణధీర్, బేధం నరేందర్, గోపినవేణి కుమార్, కోమిరెడ్డి నిఖల్, భూరం శ్రీనవాస్, భూరం రమేష్, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గా ఎన్నికైన గడ్డం భరత్ రెడ్డి

**మెట్ పల్లి జూన్ 07 నీలగిరి వార్త**

మెట్ పల్లి డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామానికి చెందిన గడ్డం భరత్ రెడ్డి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గా ఎన్నిక అయ్యాడు. గత సంవత్సరంలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన వ్రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గా ఎన్నికయ్యాడు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకుని ప్రస్తుతం హైదరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో విధుల్లో చేరాడు. భరత్ రెడ్డి నిట్ నాగ్ పూర్ లో బిటెక్ (సివిల్ ఇంజనీర్ ) పూర్తి చేసాడు. భరత్ సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. ఒక చిన్న గ్రామంలో జన్మించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గడ్డం భరత్ రెడ్డి ని గ్రామస్థులు అభినందిస్తున్నారు.



# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విశ్వఖర్మ నాలెడ్జ్ సెంటర్ పదవ వార్షికోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త జూన్ 07 శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ పదవ వార్షికోత్సవ వేడుకలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వకర్మల సంక్షేమం అభివృద్ధి సాధికారతే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ దశాబ్దకాలం పూర్తి చేసుకుని ముందుకు సాగుతుందని, గత పదేళ్లుగా విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ విశ్వనాధుల పుష్పగిరి విశ్వకర్మ జాతి అభివృద్ధి, ఐక్యత కొరకై జాతి రత్నాలకు అవార్డులు, నిరాహార దీక్షలు, బైక్ ర్యాలీ, పాదయాత్రతో ఎంతో కృషి చేశారని వారి బృందానికి ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ 10 వసంతాలలో వాళ్ల శక్తికి మించి ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని ఇకముందు కూడా విశ్వకర్మలకు ఇలాగే సహాయ సహకారాలు అందించాలని ఆ మార్గంలో తాము కూడా వీరికి సహాయపడతామని, రాబోయే రోజుల్లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏసీ పి కిరణ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు , బిజెపి నేత కమ్మరి మహేష్ , రమేష్ చారి , సినీ నటుడు జబర్దస్త్ ఫణి , శివకుమార్ , త్రినాథ్ , లోకేష్ , శ్రీను మరియు ఎందరో కవులు, కళాకారులు, మేధావులు, ప్రొఫెసర్లు, సంఘ సేవకులు, రాజకీయ నాయకులు మరియు మరెందరో విశ్వకర్మ లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్ ఆవిష్కరించిన గణేష్ ముదిరాజ్

**నీలగిరి వార్త జూన్ 07 శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్‌ను ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ చిత్రంలో అంజి హీరోగా, స్మార్ట్ సుప్రియ హీరోయిన్‌గా నటించగా, అరుణ్ చిరుమణి కథా రచయిత మరియు దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందుతూ ఘన విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ, చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. నితిన్, శంకర్, సాయి నరసింహ, నీలకంఠ, చిన్న నాని, నరసింహ, చింటూ తదితరులు పాల్గొన్నారు.




# ఫిట్ ఇండియా మరియు ప్రపంచ సైకిల్ దినోత్సవం

**కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్, పెద్దాపురం**

**ఎస్డిపిఓ శ్ ఏబిజి తిలక్ మరియు జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావు**

**ఆదేశాల ప్రకారం కార్యక్రమాన్ని జగ్గంపేట పోలీసులు నిర్వహించారు**

**జగ్గంపేట నీలగిరి వార్త జూన్ 7**

ఈరోజు ప్రపంచ సైకిల్ దినోత్సవం మరియు ఫిట్ ఇండియా మూమెంట్ లో భాగంగా జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావు, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు సిబ్బందితో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శారీరిక దృఢత్వాన్ని, ఆరోగ్యకర జీవనశైలిని, పర్యావరణ పరిరక్షణ కల్పిస్తాదన్నారు ఈ యొక్క సైకిల్ ర్యాలీ జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద నుంచి మొదలుకొని సర్వీస్ రోడ్ మీదుగా జేవియర్ జంక్షన్ నుంచి జగ్గంపేట మెయిన్ రోడ్, గోకవరం రోడ్డు మీదుగా నిర్వహించారు... పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు సైకిల్ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు...






# పార్టీ లోఎస్సీ సోదరులందరికీ సముచిత న్యాయం

### సమున్నతస్థానం.. టీపీసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

### త్వరలోనే అన్ని కమిటీల ను పూర్తిచేసి పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తాం..బండి రమేష్

**నీలగిరి వార్త - కూకట్ పల్లి**

పార్టీ కమిటీల ఏర్పాటులో ఎస్సీ సోదరులందరికీ సముచిత న్యాయం సమున్నతస్థానం కల్పించడం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నయ్య ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం కార్యాలయం హేమ దుర్గా భవన్లో ఆదివారం ఎస్సీ సోదరులతో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు డివిజన్లకు కమిటీల నియామకం కోసం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కమిటీల ఏర్పాటు పాత కొత్తల మేలు కలయికగా ఉంటుందని తద్వారా అందరికీ పార్టీలో తగిన గౌరవం గుర్తింపు ఉంటాయని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు . అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ లోను ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఎస్సీ సోదరులను గుర్తించి వారికి పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. సీనియర్ల సేవలను పార్టీకి ఉపయోగించుకుంటూనే కొత్త వారికి సైతం అవకాశాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే అన్ని కమిటీల ను పూర్తిచేసి పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య , కరక పెంటయ్య, బాల నరసింహా, రమేష్ , కృష్ణ, రాము, రమాదేవి , తదితరులు పాల్గొన్నారు...



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో...





### వసంతనగర్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

### ప్రజా సేవే తన లక్ష్యం సాయిబాబు చౌదరి..


**నీలగిరి వార్త - కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం కేపీ హెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్ పరిధిలోని సిక్స్ ఫేస్ట్ కాలనీలో ప్రజా ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో, మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు.మెడికవర్ హాస్పిటల్స్, వాసన్ ఐకేర్, ఏషియన్ డెంటల్ సంస్థల సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి కాలనీ వాసుల నుంచి విశేష స్పందన లభించింది. వందలాది మంది ప్రజలు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పొందారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి సేవలను ప్రశంసించారు. రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా సామాజిక సేవకుడిగా ప్రజలకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన మందలపు సాయిబాబు చౌదరి, ప్రజా సేవే తన లక్ష్యమని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ ఉచిత హెల్త్ క్యాంప్ స్థానికంగా విశేష ఆదరణ పొందింది. ప్రజల సంక్షేమమే అసలైన రాజకీయమనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటిచెప్పినట్లు పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వైద్య నిపుణులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం..

### భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపంతో .. భర్త ఆత్మహత్య

**నీలగిరి వార్త - కూకట్ పల్లి**



"కుటుంబ కలహాలు ఒకరి ప్రాణాన్ని బలితీసుకున్నాయి. భార్య కాపురానికి రావడం లేదనే మనస్థాపంతో ఓ పూజారి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషాద ఘటన సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఐడీపీఎల్ టౌన్‌షిప్‌లోని శివాలయంలో పూజారిగా పనిచేస్తున్న కొండూరి కిషోర్ శర్మ (42) ఆదివారం మధ్యాహ్నం తన నివాసంలో ఫ్యాన్ హుక్కు కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్యతో ఏర్పడిన విభేదాలే ఈ దారుణానికి కారణమని తెలుస్తోంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...
కిషోర్ శర్మ ఎనిమిదేళ్ల క్రితం పిఠాపురం గ్రామానికి చెందిన మల్లేశ్వరి దేవిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరికి సంతానం లేదు. అయితే, గత కొన్ని నెలలుగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే మూడు నెలల క్రితం మల్లేశ్వరి దేవి పుట్టింటికి వెళ్లిపోయింది. భార్యను కాపురానికి తీసుకురావడానికి కిషోర్ శర్మ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. భార్య దూరం కావడం తో మనస్థాపంతో, తీవ్ర ఒత్తిడికి లోనైన కిషోర్ శర్మ.. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని అఘాయిత్యానికి పాల్పడ్డారు.స్థానికుల ద్వారా సమా చారం అందుకున్న బాలానగర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి భైరవమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. భార్యాభర్తల మధ్య గొడవలకు గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు...

# శేరిలింగంపల్లి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలి

### ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్

**నీలగిరి వార్త జూన్ 07 శేరిలింగంపల్లి ప్రతినిధి(అశోక్)**




శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల కోసం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కొత్త హామీలు ఇవ్వడానికి ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. ఐటీ రంగ విస్తరణ, ఫ్లైఓవర్లు, రోడ్ల అభివృద్ధి, మిషన్ భగీరథ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలతో శేరిలింగంపల్లి దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిస్థాయి పురోగతి కనిపించడం లేదన్నారు. మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ వాటి అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యలు, రోడ్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయకుండా కొత్త శంకుస్థాపనలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు.అలాగే శేరిలింగంపల్లి రాజకీయాల గురించి మాట్లాడే ముందు స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా అరికేపూడి గాంధీ ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో ఉన్నారో, ఆయన రాజకీయ వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. పార్టీ మార్పులు, రాజకీయ అవకాశవాదం గురించి మాట్లాడే నాయకులు ముందుగా తమ వైఖరిని ప్రజల ముందు స్పష్టంగా ఉంచాలని అన్నారు.శేరిలింగంపల్లి ప్రజలు రాజకీయ ప్రసంగాల కోసం కాకుండా అభివృద్ధి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ప్రజలకు జవాబు చెప్పాల్సిన సమయం వచ్చింది. శంకుస్థాపనల కంటే హామీల అమలే ముఖ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలి. శేరిలింగంపల్లి ప్రజలకు వాస్తవాలు చెప్పి, అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి.ఉద్యమకారుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ డిమాండ్ చేసారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం..

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

**నీలగిరి వార్త - కూకట్ పల్లి**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పూజిత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి జాతర, కళ్యాణం నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీ స్వామివారి ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు కల్యాణానికి సంబంధించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేల సంఖ్యలో హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నసంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఉదయ్, అరవింద్ , గోపాల్ చౌదరి , రంగమోహన్, ఆదినారాయణ , తదితరులు పాల్గొన్నారు..



# జైలులో వేస్తారని రాజీపడే, అమ్ముడుపోయే వాళ్లం కాదు

### మేం ఈ దేశ యువత, విద్యార్థులం.. ఇది సుదీర్ఘ పోరాటంధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఉద్యమం మొదలెట్టాంవాళ్లకు సిగ్గులేదు..

### మా అకౌంట్లు హ్యాక్ చేశారు: అభిజీత్ దీప్కే

### జంతర్‌మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ' భారీ నిరసన


### వేలాదిగా పాల్గొన్న యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు

### కేంద్ర మంత్రి ప్రధాన్ వారంలోగా రాజీనామా చేయాల్సిందే

### లేకుంటే ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేస్తాం: సీజేపీ

### మద్దతు తెలిపిన విపక్షాలు.. సీజేపీ వెనుక కేజ్రీవాల్: కాంగ్రెస్

**ఢిల్లీ నీలగిరి వార్త జూన్ 7**



న్యూఢిల్లీ, జూన్ 6: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) శనివారం నిర్వహించిన నిరసనకు భారీ స్పందన లభించింది. పాఠశాల, కాలేజీ విద్యార్థులు, పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ నిరసనకు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ప్రసంగించారు. 'మిత్రులారా! ఇది సుదీర్ఘ పోరాటం. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కోరుతూ సోషల్ మీడియాలో మనం నెల కిందట ఉద్యమం ప్రారంభించాం. కానీ, ఈ వ్యక్తులు (కేంద్ర ప్రభుత్వంలోనివారు) ఎంత సిగ్గులేని వారంటే అతడిపై చర్యలు తీసుకునేబదులు మన సోషల్ మీడియా ఖాతాలను హ్యాక్ చేయటం, మన పోస్టులను డిలీట్ చేయటం వంటి వాటి మీద దృష్టి పెట్టారు. వాళ్లకు నేను చెప్పేదేమిటంటే.. మీరు మా పోస్టులను తొలగించగలరు. కానీ, మమ్మల్ని ఇక్కడి నుంచి తప్పించలేరు' అని పేర్కొన్నారు. అమెరికా నుంచి తన ప్రయాణాన్ని గుర్తు చేస్తూ.. శనివారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగే ముందు ఇవే తన జీవితంలో స్వేచ్ఛకు సంబంధించిన చివరి క్షణాలని అనిపించిందని అభిజీత్ దీప్కే చెప్పారు. అయినప్పటికీ, యువత భవిష్యత్తు కోసం తన స్వేచ్ఛను త్యాగం చేయటానికి పూర్తిగా సిద్ధమయ్యాయనన్నారు.తాను భారత్ నుంచి అమెరికాకు వెళ్తున్నప్పటి కంటే అమెరికా నుంచి తిరిగి వస్తున్నప్పుడే తన తల్లి ఎక్కువగా ఏడ్చారని, భారత్‌లో దిగగానే తనను అరెస్టు చేస్తారని ఆమె భయపడ్డారని వెల్లడించారు. 'ఇది కేవలం మా అమ్మ భయం మాత్రమే కాదు. రాజకీయాల మీద స్పందించే ప్రతీ యువతి, యువకుడి తల్లిదండ్రుల భయం ఇది. ఎంతకాలం భయంలో బతుకుదాం? వారికి (ప్రభుత్వానికి) చెప్పండి.. మేం భయపడటం లేదని' అని పిలుపునిచ్చారు. నిరసనలో పాల్గొన్న ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. ప్రశ్నాపత్రాలు లీకయ్యాయని ఇంట్లో కూర్చొని ఏడవటమో, రోడ్డు మీదకొచ్చి విధ్వంసం సృష్టించటమో కాకుండా, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువతను చూస్తే తనకు ముచ్చటేస్తుందన్నారు. దీప్కేను కాక్రోచ్ ఇన్ చీఫ్(ప్రధాన బొద్దింక)గా అభివర్ణించారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య, సీపీఐకి చెందిన అన్నీ రాజా, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. సీజేపీకి సంకేతంగా పలువురు కాక్రోచ్ మాస్కులను ధరించారు. ఉదయం 11 నుంచి మొదలైన నిరసన ప్రదర్శన మధ్యాహ్నం 3.30 వరకూ కొనసాగింది. అభిజిత్ దీప్కేకు నలతగా ఉండటంతో నిరసనను ముగించారు. కాగా, నిరసన సమయంలో గందరగోళం సృష్టించటానికి ప్రయత్నిస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు.

**కాంగ్రెస్ విమర్శలు**

కాక్రోచ్ ఉద్యమానికి పలు విపక్షాలు మద్దతు ప్రకటించాయి. దేశ యువతలో నెలకొన్న నిరాశకు, ఆగ్రహానికి వ్యక్తీకరణే ఈ ఉద్యమమని ఆప్ అధినేత కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. వారిని దేశవ్యతిరేకులని నిందించే బదులు వారి సమస్యలు తీర్చటంపై మోదీ ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. 'భారత యువత ఒక విప్లవాన్ని ప్రారంభించింది' అని అఖిలేశ్ యాదవ్ ట్వీట్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం భిన్నంగా స్పందించింది. సీజేపీని నడిపిస్తున్నది కేజ్రీవాలే అని సుప్రియ శ్రీనాథె విమర్శించారు.

**దేశవ్యాప్త ఉద్యమం**

నిరసన ముగిసిన అనంతరం సీజేపీ అధికార ప్రతినిధులు అశుతోష్ రణ్‌కా, సౌరవ్‌దాస్ విలేకర్లతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వానికి వారం రోజుల సమయం ఇస్తున్నామని, ఆలోపు ధర్మేంద్ర ప్రదాన్‌తో ప్రధాని మోదీ రాజీనామా చేయించాలని, లేదంటే ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు. భారతదేశ జెన్‌జీ రక్తంలో గాంధీజీ, అంబేద్కర్ ఉన్నారని.. ఇంత పెద్ద సంఖ్యలో నిరసనకు దిగినా.. క్రమశిక్షణతో, శాంతియుతంగా ఉండటమే దీనికి నిదర్శమని చెప్పారు.

# ఈనెల 14న ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఎ-2లకు ట్రైనింగ్ వర్క్ షాప్ సక్సెస్ చేయాలి







## ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

## 37, 32, 33, 34, 5వ డివిజన్లలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**నీలగిరి వార్త ప్రతినిధి కరీంనగర్ జూన్ 07**

ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ట్రైనింగ్ వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని 37, 32, 33, 34, 05వ డివిజన్ల పరిధిలో శాసాహేబ్ మొహాల్ల, రజ్వీచమన్ సిటిజన్ కాలనీ, సలఫీ నగర్, హుస్సేనీపుర, ఆల్ మంజూర్ ఫంక్షన్ హాల్ రోడ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. సూర్యుడు భగ, భగ నిప్పులు కురిపించే విధంగా, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా దాన్ని లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 1500మంది ప్రతినిధులతో, 390మంది బూత్ లెవల్ ఏజెంట్లతో భారీ స్థాయిలో సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో, ట్రైనింగ్ వర్క్ షాప్ ను బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అరిఫ్ అహ్మద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారొద్దీన్, అన్నేమల్ల సురేష్, గాలి రాజు, తాజుద్దీన్, సాజిద్, వసీం, ఇంతియాజ్ మిర్జా, మేరాజ్, షబ్బీర్, మిర్జా పాషా, షాకిర్ నవ్హి, సాలాం చావూష్ ఆయా డివిజన్ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో..

## శ్రీ అల్లూరి సీతారామరాజు చలివేంద్రం విజయవంతంగా 6 వ వార్షికోత్సవం.

## సేవే మా ధ్యేయం -- సమాజ సేవే మా లక్ష్యం..

## క్షత్రియయూత్ ఫెడరేషన్

**నీలగిరి వార్త - కూకట్ పల్లి**

2021లో ప్రారంభమైన శ్రీ అల్లూరి సీతారామరాజు చలివేంద్రం, 2026లో విజయవంతంగా 6వ సంవత్సరంలోకి ప్రవేశించి మరోసారి సమాజ సేవలో తన ప్రత్యేకతను చాటుకుంది.ఉగాది సందర్భంగా 19-03-2026 న ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం, 07-06-2026 నాటికి మొత్తం 81 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించబడింది.ఈ చలివేంద్రం ద్వారా సుమారు 3- 4 లక్షల మందికి చల్లని మంచినీరు, మజ్జిగ అందించబడింది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతిరోజ సహకరించిన దాతలకు, శని, ఆదివారాల్లో తమ వ్యక్తిగత పనులను పక్కన పెట్టి సేవా కార్యక్రమంలో పాల్గొన్న కే వై ఏఫ్. సభ్యులందరికీ, మజ్జిగ తయారీలో సహకరించిన ,కేవైఏఫ్ టీంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు..అలాగే 81 రోజుల పాటు నిరంతరాయంగా సేవలందించిన ఇద్దరు యువకుల సేవలను గుర్తించి, క్షత్రియ యూత్ ఫెడరేషన్ తరపున వారికి బట్టలు, స్వీట్ బాక్స్‌లు బహూకరించడం జరిగింది.ఈ మహత్తర సేవా కార్యక్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ క్షత్రియ యూత్ ఫెడరేషన్ (కే వై ఏఫ్ ). తరపున హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు.సేవే మా ధ్యేయం -- సమాజ సేవే మా లక్ష్యం..క్షత్రియ యూత్ ఫెడరేషన్ (కే వై ఏఫ్ )..



# పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి..

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

## సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

**నీలగిరి వార్త కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం లోని శ్రీ శ్రీ నగర్ లో పార్టీ ఆఫీస్ లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం కష్టజీవులపై వంటింటి గ్యాస్ ధరలు పెంచి కష్టజీవులపై కొరడా విధించిందని దీనిని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ లు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంక్షోభానికి కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలే కారణమని దేశంలో రూపాయి విలువ రోజురోజుకీ క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం 12 సంవత్సరాల లో 414రూ.ఉన్న గ్యాస్ ధరలను 994రూ పెంచిందని పేద ప్రజలకు ఎలాంటి సబ్సిడీ లేకుండా భారాలుగా ధరలను పెంచుతూ ప్రజలను మరింత దారిద్రంలోకి నెట్టేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల్లో బ్యాంకు రుణాలు మాఫీ చేస్తూ వాటి అప్పుని పేద ప్రజలపై సబ్సిడీ లేకుండా ఎక్సైజ్ సుంకాల రూపంలో అధిక పన్నులు దేశ ప్రజలపై విధిస్తూన్నారు. ఇదే నా దేశ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న భక్తి అని అన్నారు. పెట్రోల్,డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాల ధరలు తగ్గించాలని అన్నారు వెంటనే పెంచిన వంట ఇంటి గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ప్రజలందరినీ ఐక్యం చేసి ప్రజా పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ధర్మారావు, పి శంకర్, బి చైతన్య రెడ్డి, జోగారావు, నరసమ్మ, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు..



# దేశ సేవ చేసే భాగ్యం దక్కడం గర్వకారణం - సమ్మిగౌడ్ చిలువేరు

## అండగా ఉంటాను ఐపీఎస్ గా ఎదగాలి..

## గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్

**కేసముద్రం,జూన్ 07, నీలగిరి వార్త**

పేదరికం చదువుకు అడ్డంకి కాదని,పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాన్నైనా అధిరోహించవచ్చని నిరూపించాడు ఆ యువకుడు.కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన చింతకుంట్ల చరణ్ కుమార్ 19 అతి చిన్న వయసులోనే సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఉద్యోగం సాధించి, తన కుటుంబానికి, గ్రామానికి కీర్తిని తీసుకువచ్చాడు. చరణ్ కుమార్ ఉద్యోగం సాధించిన అనంతరం, ప్రముఖ సామాజిక నాయకులు సమ్మిగౌడ్ చిలువేరును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.స్వయంకృషితో సాధించిన విజయం.. యువతకు ఆదర్శంచరణ్ కుమార్ తండ్రి చింతకుంట్ల ముత్తయ్య తాపీ మేస్త్రిగా,తల్లి పుష్పలత ఆశా వర్కర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఎంతో సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చరణ్ కుమార్,నిత్య జీవితంలో ఎన్నో సవాళ్లను అధిగమించి స్వయంకృషితో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం విశేషం.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ.. “పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఓర్చి దేశ సేవ చేసే స్థాయికి చేరుకోవడం చాలా గొప్ప విషయం..చరణ్ కుమార్ సాధించిన ఈ విజయం గ్రామంలోని ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తుంది” అని కొనియాడారు. బి ఎస్ ఎఫ్ తో ఆగకుండా భారతీయ పోలీస్ సర్వీస్ ఉద్యోగం ఐపీఎస్ సాధించాలి చరణ్ కుమార్ ఇక్కడితోనే ఆగిపోకుండా,భవిష్యత్తులో ఉన్నతమైన భారతీయ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారిగా ఎదగాలనే లక్ష్యంతో మరింత కష్టపడాలని సమ్మిగౌడ్ ఆకాంక్షించారు.ఆ లక్ష్య సాధనలో విద్యాపరంగా, మార్గదర్శకత్వం పరంగా ఎలాంటి సహాయం అవసరమైనా తానే పెద్దన్నగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.పెద్ద దిక్కుగా నిలిచిన సమ్మిగౌడ్ గత ఎన్నో సంవత్సరాలుగా ఆశా వర్కర్ల సమస్యలపై నిరంతరం పోరాడుతూ,వారికి అండగా నిలుస్తున్న సమ్మిగౌడ్ పట్ల చరణ్ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తమ కుటుంబానికి కూడా పెద్ద దిక్కుగా ఉంటూ,అనేక సందర్భాల్లో చరణ్ విద్యాభ్యాసంపై,భవిష్యత్తుపై ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందించారని వారు భావోద్వేగంతో



గుర్తు చేసుకున్నారు.మామయ్య ఆశీస్సులు మరిన్ని బాధ్యతలను పెంచాయి చరణ్ కుమార్ బీఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన తర్వాత నా తల్లి స్వంత అన్నగా భావించే సమ్మిగౌడ్ మామయ్య ఆశీర్వాదం తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చరణ్ కుమార్ తెలిపారు. ఆయన చూపిస్తున్న ఆదరణ, ప్రోత్సాహం తనపై మరింత బాధ్యతను పెంచాయని, భవిష్యత్తులో ఖచ్చితంగా ఐపీఎస్ సాధించి దేశానికి మరింత సేవ చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సమ్మిగౌడ్ చరణ్ కుమార్‌ను ఘనంగా శాలువాతో సత్కరించి,దేశ సేవలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని దీవించారు.

# ఎంచిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలు తక్షణమే తగ్గించాలి--

## కాంగ్రెస్ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మన్ బాబు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్

**గోదావరిఖని జూన్ 07 నీలగిరి వార్త**

కేంద్రం ప్రభుత్వం మళ్ళీ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలు రెట్లు , సిలెండర్ ధర 29 రూపాయలు రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో అనేక ఆర్థిక ఇబ్బందులతో అవస్తలు పడుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు పెరిగిన ధరలు చెల్లించి కొనుగోలు చేసే శక్తి లేక అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక నష్టం దేశం లో పేద మధ్యతరగతి ప్రజల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్నా తక్షణమే పెంచిన ఫ్రా+ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి అని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు గతం లో పేద ప్రజలకు అండగా ఆర్థిక సాయం చేస్తాం అని వాగ్దానాలు చేసి జాన్ దన్ బ్యాంక్ ఖాతా అకౌంట్ లు ఏర్పాటు చేసుకోమని చెప్పి ఎలాంటి సహాయం చేయక పేద మధ్యతరగతి ప్రజలను మభ్య పెట్టిన ప్రభుత్వం ఇపుడు వారిపై ఆర్థిక భారం వేస్తూ ఫ్రా+ గ్యాస్ సిలిండర్ ధర పెంచడం బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు చాటుకుంది ఇవన్నీ గమనిస్తూ ప్రజలు వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో బీజేపీ పి ఓడిస్తూ తగిన బుద్ధి చెపుతారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు అన్నారు ఇప్పటికైనా ధనిక వ్యాపార వర్గాలకు అనుకూల విధానాలు




విడనాడి సామాన్య ప్రజలకు మేలు చేసే విధానాలు అమలు చేయడం ద్వారా పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలి అని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు

# రామచంద్రపూర్ కాలనీలో రూ.17 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం...

**కరీంనగర్,జూన్7 నీలగిరి వార్త :**



నగరంలోని 12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీలో రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రామచంద్రపూర్ కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, స్థానికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.